

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 18 నవంబర్ 2025 15 పేజీలు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి




# భీమన్న ఆలయంలో బ్లాక్ టికెట్ల దందా..!

- కళ్యాణ టికెట్లు బ్లాక్‌లో విక్రయం
- భక్తుల ఆగ్రహ జ్వాలలు.. బుకింగ్ కౌంటర్ ధ్వంసం
- టికెట్ల కొరతపై ఉద్రిక్తత..



**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. రాజన్న ఆలయ విస్తరణ పనులు (మిగతా 2లో)

# 'షీ -లీడ్స్' స్ఫూర్తి... మహిళా బ్లూ కోల్ట్స్ విప్లవం



- కరీంనగర్‌లో వినూత్న పోలీసింగ్
- క్షేత్ర స్థాయిలో ఎదుర్కొనే సవాళ్లకు సమగ్ర శిక్షణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో




# యథేచ్ఛగా మట్టి దందా

- రూ.లక్షలు గడిస్తున్న దళారులు
- కనుమరుగవుతున్న కొండలు, గుట్టలు

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలం లో మట్టి మాఫియా దందా జోరుగా సాగుతున్నది.మట్టి అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. మండల కేంద్రం ,పరిసర గ్రామాలు ఆనుకోని సహజ సిద్ధంగా ఎత్తైన కొండలు, గుట్టలు ఉన్నాయి. రహదారినీ రోడ్డుకు ఇరువైపులా ప్రైవేట్ వెంచర్లు విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారు. ఆ వెంచర్లలో అంతర్గత రహదారుల ఏర్పాటుకు అవసరమైన ఎర్ర మట్టిని రాత్రీ, పగలు తేడా లేకుండా అక్రమంగా తరలిస్తూ రూ.లక్షలు సంపాదిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా మండలానికి చెందిన కొందరు అధికార పార్టీ కార్యకర్తలు నిబంధనలకు విరుద్ధంగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. మట్టి తరలింపునకు అనుమతులు తీసుకోకపోయినప్పటికీ, తాము అధికార పార్టీ కార్యకర్తలమన్న ధీమాతో రేయింబవళ్లు ఎక్స్‌కవేటర్‌తో భారీ టిప్పర్లు, ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారు. మండల కేంద్రం, గోడిసెల పేట,పాత గూడూరు మొదలైన ప్రాంతంలో ఉన్న గుట్టలు, కొండలను పూర్తిగా తవ్వేస్తున్నారు. ఇదేమి దందా అని ఎవరైనా స్థానికులు అడ్డుకుంటే వారి పట్ల దురుసుగా ప్రవరిస్తూ దాడులకు పాల్పడుతున్నారని (మిగతా 2లో)



కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలల్లో స్టూడెంట్స్ క్లబ్ విధానం

# రాష్ట్రానికి స్ఫూర్తిదాయకం



- రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అమలు చేయాలి
- విద్య, వైద్య రంగానికి మరిన్ని నిధులు ఇస్తాం
- ప్రతి ఏడాది సైకిళ్ల పంపిణీ, పరీక్ష ఫీజు చెల్లిస్తాం
- జిల్లా కలెక్టర్‌కు అభినందనలు
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

# తల్లితో కలిసి భర్తను హతమార్చిన భార్య

- బోర్లా పడి చనిపోయినట్లు చిత్రీకరణ

**సూర్య మల్లాపూర్**

తల్లితో కలిసి భార్య తన భర్తను హత్య చేసిన ఘటన మండలంలోని కొత్తదామరాజ్ పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్, మల్లాపూర్ ఎస్ఐ కె.రాజు పరిశీలించారు. వివరాల్లోకి వెళితే.. మెట్‌పల్లి అర్బన్ కాలనీకి చెందిన మందపల్లి (మిగతా 2లో)





# భీమన్న ఆలయంలో బ్లాక్ టికెట్ల దందా..!

*(మొదటి పేజీ తరువాయి)*

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతుండటంతో, అధికారులు దర్శన ఏర్పాట్లు, ఆర్జిత సేవలు, కోడె మొక్కులు భీమేశ్వరాలయంలో ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే వేలాదిమంది భక్తులు స్వామివారి దర్శనం కోసం భారీ క్యూల్లో నిలబడి ఎదురుచూశారు. ముఖ్యంగా ఆర్జిత సేవలు, శివకళ్యాణం, సత్యనారాయణ వ్రతం, ప్రత్యేక దర్శనం టికెట్ల కోసం బుకింగ్ కౌంటర్ వద్ద భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. అయితే రోజు వారి కోటా ముందుగానే నిండిపోవడం, తగినన్ని టికెట్లు అందుబాటులో లేకపోవడంతో భక్తుల్లో ఆగ్రహావేశాలు చెలరేగాయి. టికెట్లు లేవనే సమాధానంతో గంటల తరబడి నిలబడి, చివరికి "టికెట్లు లేవనే సమాధానం వినడంతో కోపోద్రిక్తులైన భక్తులు బుకింగ్ కౌంటర్‌పై విరుచుకుపడి ధ్వంసం చేశారు. దేవాలయ సిబ్బందిపై కూడా తీవ్ర ఆరోపణలు గుప్పించారు. "శివకళ్యాణం, సత్యనారాయణ వ్రతం టికెట్లు బ్లాక్‌లో అమ్ముతున్నారు. భక్తులను ఇబ్బంది పెడుతున్నారు అంటూ ఈవోను నిలదీశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆలయ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం, కళ్యాణ మండపం సామర్థ్యం దృష్ట్యా రోజుకు 79 కళ్యాణ టికెట్లు మాత్రమే జారీ చేస్తున్నట్లు తెలిసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయవలసిన అధికారులు ఆ స్థాయిలో ఏర్పాటు చేయలేదని భక్తులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని భీమేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాది మంది భక్తులు దర్శనానికి విచ్చేస్తారు అదే స్థాయిలో శివకళ్యాణం సత్యనారాయణ వ్రతాలు ఆర్జిత సేవలు కోడెమొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ భక్తుల సంఖ్య సంఖ్యకు తగ్గట్టుగా ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని భక్తులు మండిపడుతున్నారు. శివకళ్యాణం సత్యనారాయణ వ్రతాల భక్తులకు తగ్గట్టుగా టికెట్ల సంఖ్య చాలా తక్కువగా కేటాయిస్తున్నారని భక్తులు తెలిపారు. "భారీగా రద్దీ వస్తుందని ముందుగానే తెలుసు%0% అయినా కూడా ఎందుకు అదనపు ఏర్పాట్లు చేయలేదు?" అని వారు ప్రశ్నించారు.

**- లడ్డు కౌంటర్ వద్ద ఇబ్బందులు**

భక్తులు ఆలయం ముందు గల లడ్డు కౌంటర్ నందు స్వామి వారి పులిహోర, లడ్డు ప్రసాదం తీసుకునే క్రమంలో ఇబ్బందులు పడ్డారు. ఆలయంలో దర్శనం చేసుకున్న భక్తుల ఎగ్జిట్ ద్వారం లడ్డు కౌంటర్ ముందు ఏర్పాటు చేయడంతో భక్తులు లడ్డు కౌంటర్లోకి వెళ్లడానికి అవస్థలు ఎదుర్కొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ నేపథ్యంలో భీమేశ్వరాలయం వద్ద సరిపడా ఏర్పాట్లు చేయడంలో ఆలయ అధికారులు విఫలమయ్యారని భక్తులు ఆగ్రహ జ్వాలలు వ్యక్తం చేశారు.

# 'షీ-లీడ్స్' స్ఫూర్తి... మహిళా బ్లూ కోల్ట్స్ విప్లవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

'మేమున్నాం' అనే ధైర్యాన్ని, భరోసాను కేవలం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్నారు కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లోని మహిళా పోలీసులు. పోలీసు శాఖలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం వినూత్నమైన 'షీ-లీడ్స్' శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేవలం ఆఫీస్ విధులకే పరిమితం కాకుండా, మహిళా పోలీసులను 'విజిబుల్ పోలీసింగ్'లో ముఖ్య భాగస్వామ్యం చేసేందుకు వారికి 'బ్లూ కోల్ట్స్' విధులు కేటాయించడం, ఈ ఆలోచన ఇప్పటికే సత్ఫలితాలనిస్తోంది. ప్రజలకు భద్రతపై మరింత దృఢమైన నమ్మకాన్ని కల్పించడంలో మహిళా బ్లూ కోల్ట్స్ కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే క్షేత్ర స్థాయిలో సంఘటనలు ఎదురైనపుడు సమర్థవంతంగా ఎదుర్కొనేలా మహిళా పోలీసులను తీర్చిదిద్దడం ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం అని సీపీ తెలిపారు.

**- క్షేత్ర స్థాయిలో ఎదుర్కొనే సవాళ్లకు సమగ్ర శిక్షణ**

'పోలీసు శాఖలో విధులు నిర్వహించాలంటే శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా కూడా దృఢంగా ఉండాలని, మనల్ని మనం రక్షించుకునే స్థితిలో ఉన్నప్పుడే ప్రజలను రక్షించగలం' అని సీపీ గౌష్ ఆలం ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ నినాదానికి అనుగుణంగానే, దాదాపు 100



మంది మహిళా పోలీసులకు (షీ టీమ్స్ సభ్యులతో సహా) రెండు దశల్లో కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నామని తెలిపారు.

**- కరాటే (అన్ ఆర్మ్డ్ కంబాట్ కోర్స్):**

ఆత్మరక్షణ విద్యలో సుశిక్షితులుగా తీర్చిదిద్దడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని, వీరు తమను తాము రక్షించుకోవడమే కాక, ఆపదలో ఉన్న పౌరులకు రక్షణ కల్పించేలా వీరికి శిక్షణ అందిస్తున్నామన్నారు.

**- నిరసనకారుల నిర్వహణపై శిక్షణ:**

ధర్నాలు, నిరసనల్లో ముఖ్యంగా మహిళా నిరసనకారులను తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు మెళకువలుపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ సున్నితమైన అంశాలను ఎలా సమర్థంగా, మానవీయంగా నిర్వహించాలో నేర్పిస్తున్నామన్నారు.

**- మానసిక ఒత్తిడి అధిగమనం:**

కఠినమైన క్షేత్ర స్థాయి విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు, పోలీసులకు మానసిక దృఢత్వాన్ని పెంచేలా ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించామని సీపీ తెలిపారు.


**- భరోసాకి కొత్త అర్థం**

క్షేత్ర స్థాయిలో సంఘటనలు ఎదురైనపుడు, ఏ మాత్రం తొట్రుపాటు లేకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా ఈ శిక్షణ మహిళా పోలీసులను సన్నద్ధం చేస్తోంది. విధి నిర్వహణలో నిరంతర అప్రమత్తత అవసరమని, నేర్చుకున్న ఈ అంశాలను అవసరమైతే తప్పకుండా ఉపయోగించుకోవాలని సీపీ మహిళా పోలీసులకు సూచించారు. కరీంనగర్ పోలీసు కమీషనరేట్ తీసుకున్న ఈ 'షీ-లీడ్స్' చొరవ, మహిళా శక్తిని కేవలం కార్యాలయానికే పరిమితం చేయకుండా, ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా వారికి మరింత దగ్గరయ్యేలా చేస్తుందని సీపీ ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా బ్లూ కోల్ట్స్ బృందం వీధుల్లో తిరుగుతుంటే, తమకు రక్షణ ఉందనే ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రజల్లో మరింత పెరుగుతాయని సీపీ అభిప్రాయ పడ్డారు. ఈ వినూత్న సంస్కరణ ద్వారా కరీంనగర్ పోలీసు శాఖ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సత్ఫలితాలనిస్తుందని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీ శ్రీనివాస్ జి, వేణుగోపాల్, మాధవి కరాటే మాస్టర్ వసంత్ కుమార్ ఇతర ఇన్స్పెక్టర్లు మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యథేచ్ఛగా మట్టి దందా

*(మొదటి పేజీ తరువాయి)*

పలువురు ఆరోపిస్తున్నారు. మట్టి అక్రమ దందా కోసం ప్రత్యేకంగా ఎక్స్‌కవేటర్లు, భారీ టిప్పర్లు, ట్రాక్టర్లను కొనుగోలు చేసుకుని మరీ వ్యాపారం చేస్తున్నారు. కొండలు, గుట్టల నుంచి తవ్విన మట్టిని తమకు అనువైన ప్రదేశంతో పాటు గ్రామ శివారులో డంప్ చేస్తున్నారు. అక్కడి నుంచి అవసరమైన వారికి, తదితర ప్రాంతాలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. మట్టిని అక్రమంగా తరలిస్తున్నారంటూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కాగా తమ గురించి ఎవరికి చెప్పినా భయపడేది లేదని, మాఫియా నిర్వాహకులు చెప్పడం విస్మయం కలిగిస్తున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రకృతి వనరులు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. మట్టి మాఫియాను అడ్డుకోవాలి, మట్టి మాఫియా తరలింపును అడ్డుకోవాలి. మండలానికిచెందిన కొందరు వ్యక్తులు అదేపనిగా మట్టి దందా చేస్తూ రూ.లక్షలు సంపాదిస్తున్నారు. మండల కేంద్రంశివారు గ్రామాల్లో ఎక్కడచూసినా డంప్ చేసిన మట్టి



కుప్పలు దర్శనమిస్తున్నాయి. అధికారులు స్పందించి మట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి.

# కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలల్లో స్టూడెంట్స్ క్లబ్ విధానం రాష్ట్రానికి స్ఫూర్తిదాయకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, అన్ని రంగాల్లో వారు రాణించేందుకు కరీంనగర్ జిల్లాలో వినూత్నంగా చేప ట్టిన స్టూడెంట్స్ క్లబ్బుల ఏర్పాటు విధానం రాష్ట్రానికి స్ఫూర్తిదాయకమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విధా నాన్ని రాష్ట్రమంతా అమలు చేయాల్సిందిగా ముఖ్య మంత్రికి లేఖ రాస్తానని వెల్లడించారు. జిల్లాలోని 172 పాఠశాలల్లో ఏర్పాటు చేసిన, స్నేహిత, ఈకో స్పోర్ట్స్, కాన్షియస్ నెస్, లిటరల్లి ల్యాభర్స్ క్లబ్బులలో సభ్యులుగా ఉన్న 2566 మంది విద్యార్థులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ టీ షర్టులను, బ్యాడ్జీలను అందించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 578 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లను అందజేశారు. కళాభారతిలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై విద్యార్థులకు టీ షర్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్బుల విధానం ద్వారా విద్యార్థుల్లో లీడర్ షిప్, ప్రశ్నించే తత్వం పెరుగుతుందని అన్నారు. విద్యారంగ సమస్యలను వారు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటారని తెలిపారు. ఈకో క్లబ్ విధానం ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు, మార్కెటింగ్ పై విద్యార్థులకు అవగాహన వస్తుందని, తద్వారా వారు భవిష్యత్తులో రాణించే అవకాశం ఉందని తెలిపారు. డ్రగ్స్, ఆల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండాలని, భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. కరీంనగర్లో ఏర్పాటుచేసిన క్లబ్ ల విధానం రాష్ట్ర వ్యాప్తంగా స్ఫూర్తిదాయకమని, ఈ విధానాన్ని అన్ని పాఠశాలలో అమలు చేయాలని ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తూ డ్రాపౌట్స్ ను తగ్గిస్తున్న జిల్లా కలెక్టర్ ను, విద్యాశాఖ అధికారులను అభినందించారు. విద్య, వైద్య అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందజేస్తామని, మరిన్ని సిఎస్ఆర్ నిధులను తెప్పించి అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు. ప్రతి ఏడాది తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తానని, ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫీజు తానే చెల్లిస్తానని వెల్లడించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ స్టవ్ లు, కుక్కర్లు అందజేస్తామని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న జిల్లా కలెక్టర్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రతి క్లబ్ విద్యార్థికి ప్రత్యేక బాధ్యత ఉందని తెలిపారు. స్నేహిత క్లబ్ ద్వారా బాలికల అభివృద్ధి, లైంగిక వేధింపుల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తద్వారా తమకు జరిగిన వేధింపులపై నిర్భయంగా విద్యార్థులు ఫిర్యాదు చేసే స్థాయికి వచ్చారని అన్నారు. సైన్స్ పై అవగాహన కోసం ఈకో క్లబ్ ఏర్పాటు చేశామని, విటమిన్ గార్డెన్ ల ద్వారా వ్యవసాయం, ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి వాటిపై అవగాహన తెప్పిస్తున్నామని తెలిపారు. క్రీడారంగ అభివృద్ధికి స్పోర్ట్స్ క్లబ్, మాదకద్రవ్యాల నిరోధానికి కాన్షియస్నెస్ క్లబ్బులు ఎంతగానో దోహదం చేస్తున్నాయని వెల్లడించారు. ఇంగ్లీష్ భాషతో పాటు పలు భాషల్లో పట్టుకోసం లిటరల్లీ లాంధర్స్ క్లబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తద్వారా టెడ్ టాక్స్ షోలో జిల్లాకు చెందిన 14 మంది అంతర్జాతీయ న్యూయార్క్ వేదికపై నిలిచారని అన్నారు. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ, ఎల్పిజి కనెక్షన్లు, పరీక్ష ఫీజు చెల్లింపు ద్వారా విద్యార్థులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, కృపారాణి, ఎంఈఓలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లితో కలిసి భర్తను హతమార్చిన భార్య

*(మొదటి పేజీ తరువాయి)*

భూమేష్ (31) కి కొత్తదామరాజ్ పల్లి గ్రామానికి చెందిన కోగురి విజయ తో ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అర్బన్ కాలనీలోనే నివసించిన భార్య భర్తలు గత సంవత్సరం నుండి మండలంలోని కొత్తదామరాజ్ పల్లి ఇందిరమ్మ కాలనీలో అద్దెకు వుంటున్నారు. భూమేష్ మెట్‌పల్లి లోని ఓ స్క్రాప్ షాప్ లో పని చేస్తున్నాడు. గత కొద్దిరోజులుగా ఇంట్లో ఖర్చులకి డబ్బులు ఇవ్వడం లేదని తరచూ గొడవ పెడుతున్నాడని విరక్తి చెందిన విజయ ఆమె తల్లి కోగురి లక్ష్మితో కలిసి ఆదివారం రాత్రి భూమేష్ గొంతుకు చున్నీ ని బిగించి శ్వాస తీసుకోకుండా లాగి చంపేసారు. హత్యను కప్పిపుచ్చుకునేందుకు ఇంటి ముందు వాకిట్లో భూమేష్ మృతదేహాన్ని బోర్లా పడుకోబెట్టి సాధారణంగా ముక్కుమూసుకుని పడి చనిపోయినట్లు చిత్రీకరించారని పోలీసులు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల**



బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# మహిళల రక్షణ కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## - విద్యార్థినిల హక్కులకై చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి
## - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ

**సూర్య వేములవాడ**




వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ సమావేశం జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజన అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. మహిళల విద్యార్థినిల పైన హత్యాచారాలు, మాన భంగాలు పెరిగిపోయాయని, ప్రతి నిమిషానికి మహిళలపై దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయని వాపోయారు. సంక్షేమ హాస్టల్ వసతి గృహాలో ఉన్న విద్యార్థినిలకి సానిటరీ నాప్కిన్స్ అందించాలని ప్రభుత్వాలను కోరారు. ఎస్ఎఫ్ఐ అండగా ఉంటూనే ఆడపిల్లలను పుట్టనిద్దాం..చదవనిద్దాం.. కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యార్థినులకు అందజేస్తామన్న స్కూటీల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ వసతి గృహాల్లో విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాషాయకరణ చేయడం సరికాదన్నారు. అనంతరం 20 మందితో కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ జిల్లా కమిటీ సభ్యుడు కడారీ శివ,నాయకులు దీక్షిత, యామిని, సన, హీనా ఫ్రెడ్రోస్,నీరజ,లావణ్య, శివాని తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత వసంతాల సభను విజయవంతం చేద్దాం

## - చాడ వెంకటరెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం సిద్ధించాలని ఉద్యమించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని,కార్మికుల హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే,సీపీఐ సీనియర్ నాయకులు చాడ వెంకటరెడ్డి అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు వేడుకలు డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగుతుండగా ఇందుకై చేపట్టిన బస్సు యాత్ర నేడు సిరిసిల్లకు చేరింది.ఈనెల 15న జోడేఘాట్ నుండి ప్రారంభమైన బస్సు జాత నేడు సిరిసిల్లకు చేరింది. బస్సు జాతకు సిరిసిల్ల పట్టణ సిపిఐ నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజులేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారని, కాన్పూర్,మీరట్, పెషావర్ తదితర కుట్ర కేసులు పెట్టి నాయకులను జైలులో నిర్బంధించారని గుర్తు చేశారు.భారతదేశనికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలిత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు.ఎంతో మంది నాయకులను జైల్లో పెట్టినప్పటికీ కార్మిక,విద్యార్థి, యువజన,రైతు, మహిళ,ప్రజాసంఘాలను నిర్మించి వేట్టి చాకిరి విముక్తి కొరకు కార్మికుల కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించిందని అన్నారు.ఘన చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శత వసంతాల ముగింపు సభకు ఖమ్మం నగరం వేదిక కానున్నదని అని వర్గాల ప్రజలు ఇట్టి ముగింపు వేడుకలకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కాలవేణి శంకర్,డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కడారి రాములు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు మహాసభ కరపత్ర ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



శ్రామిక వర్గ హక్కుల సారధి-ఉద్యమాల వారది సిఐటియుని ఆదరించండి అంటూ నవంబర్ 29,30 తేదీలలో సిరిసిల్లలో జరిగే సిఐటియు జిల్లా నాలుగవ మహాసభల కరపత్రం ఆవిష్కరణ చేశారు.బి.వై.నగర్ లోని కామ్రేడ్.. అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ లో సిఐటియు అనుబంధ యూనియన్ నాయకుల సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో నవంబర్ 29,30 తేదీలలో సిరిసిల్లలో జరిగే సిఐటియు జిల్లా మహాసభల నిర్వహణ,ప్రచార ఏర్పాట్లు, నిధి వసూలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది.సమావేశం అనంతరం జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి,కోడం రమణ మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం,కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలు,ప్రభుత్వాలు అనుసరి స్తున్న కార్మిక, పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పక్షాన నిలబడి అనేక సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల హక్కులను కాపాడుతున్న ఏకైక సంఘం సిఐటియు అని అన్నారు. వాణిజ్య వ్యాపారస్తులు, ప్రజా ప్రతి నిధులు ప్రతి ఒక్కరూ తమ వంతు ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించి ఉద్యమాల సారథి,పోరాటాల వారది సిఐటియుకు అండగా నిల వాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నక్క దేవదాస్,సిరిమల్ల సత్యం,ఎలిగేటి శ్రీనివాస్, ఎలిగేటి రాజశేఖర్,ఉడుత రవి,బాస శ్రీధర్,గడ్డం రాజశేఖర్,బింగి సంపత్, చింతకింది సుదన్, సందుపట్ల పోచమల్లు,తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ పాదయాత్రకు తరలిరావాలి

## - బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీనియర్ నేత ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాలతో ఉక్కుమనిషి సర్దార్ వల్ల భాయ్ పటేల్ 15వ జయంతి సందర్భంగా పార్లమెంట్ పరిధిలో ఎనిమిది కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా బండి సంజయ్ మంగళవారం సిరిసిల్లకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న రాష్ట్ర పార్టీ అని ఆదేశాలతో హుజురాబాద్‌లో జరిగే బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి రాష్ట్ర అధ్యకులు పాల్గొంటున్న సందర్భంగా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ రెండు కార్యక్రమాలలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలకు ఇంచార్గిలు వెంకటేశ్వరరావు, లింగంపల్లి శంకర్, మార్త సత్తన్న మాట్లాడుతూ వేములవాడ నుంచి పెద్ద ఎత్తున బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి కమిటీ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమన్న సేవలో మణిపూర్ సబ్ కలెక్టర్ విద్యామారి శ్రీధర్

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామిని సోమవారం మణిపూర్ సబ్ కలెక్టర్ విద్యామారి శ్రీధర్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ ఈవో ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఆలయ విశేషాలను వివరించారు.వారి వెంట ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, పర్యవేక్షకులు రాజేందర్, శ్రీకాంతాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సింహచారి, తదితర ఆలయ సిబ్బంది ఉన్నారు.

# వీర్నపల్లిలో ఇంటర్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు డిమాండ్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. వీర్నపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ప్రజా సంఘాల నాయకులు అరుణ్ కుమార్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపధ్యక్షులు మనోజ్ కుమార్ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం, వారు ఎమ్మార్వో ముక్తార్ పాషాకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్ మాట్లాడుతూ..మండలం ఏర్పడి 10 ఏళ్లు గడుస్తున్నా విద్యార్థులకు ఇంటర్ పరీక్షా కేంద్రం అందుబాటులోకి రాకపోవడం దారుణమని అన్నారు. పరీక్షా కేంద్రం లేకపోవడంతో, విద్యార్థులు పరీక్షలు రాయడానికి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్లారెడ్డిపేట, గొలపల్లి వంటి ప్రక్క మండలాలకు వెళ్లాల్సి వస్తోంది.సరైన రవాణా సౌకర్యాలు, సమయానికి బస్సులు లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, విధ్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**

ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నట్టు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమ వారం మండలంలోని సిరికొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించిన అనంతరం మాట్లాడారు.ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారమైందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని తెలిపారు. గత పది సంవత్సరాల కాలం లో ఒక్క డబుల్ బెడ్ రూం ఇండ్లు కెసిఆర్ ప్రభుత్వం ఇవ్వలేదని,ఈ ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్ళ నిర్మాణం చేపట్టిందని అన్నారు. నాడు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం రోజు నూతన వస్త్రాలను ఇచ్చినట్లు నేడు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు.




**- కేతేరేశ్వర స్వామి జాతరలో ఆది ప్రత్యేక పూజలు**

మండలంలోని అంబారి పేట గ్రామంలో శ్రీ కేతెరేశ్వర స్వామి కంకాలమ్మ దేవి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆలయ కమిటీ నిర్వాహకులు పూర్ణ కుంభంతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పిసిసి కార్య వర్గ సభ్యుడు అంజయ్య, వేగ్యారపు శ్రీహరి,పులి హరి ప్రసాద్, గోపిడీ ధనంజయ రెడ్డి, జవ్వాజి రవి తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమ వారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## కొడుకు మరణాన్ని తట్టుకోలేక తల్లి మృతి

**సూర్య-కథలాపూర్**



కొడుకు మరణంను తట్టుకోలేక ఓ తల్లి మృతి చెందడంతో మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆదివారం ఉదయం కొడుకు ఎనుగంటి రాజయ్య (42) ఆనారోగ్యంతో మృతి చెందాడు.కొడుకు మృతితో కలత చెందిన తల్లి ఎనుగంటి పోచమ్మ (80) సోమవారం ఉదయం కన్ను మూసింది.దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఒక రోజు వ్యవధిలో తల్లి కొడుకులు మృతి చెందడంతో పలువురు కంట తడి పెట్టారు. మృతుడు రాజయ్యకు భార్య, కుమారుడు ఉన్నారు.

## ఐక్యత మార్చ్‌ను పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల కొత్త బస్టాండ్ లో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి భారత సురక్ష సమితి నాయకులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు మనము సమైక్య భారతదేశాన్ని చూడగలుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, సురక్ష సమితి ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, కార్యదర్శి సింగం గంగాధర్, బాసెట్టి ప్రభాకర్, కొత్తకొండ బాలన్న, నరేందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్, కేజీబీవి పాఠశాలను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు సులోచన

**సూర్య మల్యాల**

మండలంలోని ముత్యంపేట జెడ్పిహెచ్ఎస్, తాటిపల్లి కేజీబీవీ పాఠశాలలను సోమవారం రాష్ట్ర పరిశీలకులు సులోచన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు వంట గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే తదిత అంశాల గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయసింహారావు, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవంతి పాల్గొన్నారు

## పామ్ ఆయిల్ సాగు పై రైతులకు అవగాహనా సదస్సు

**- పంట మార్పిడితో పామ్ ఆయిల్ సాగు చేసి అధిక లాభాలు పొందాలి**

**- ఎన్. అనిల్ కుమార్**

**సూర్య కొడిమ్యాల**



పిఏ సిఎస్ కొడిమ్యాల సెంటర్లో వరి సాగు చేస్తున్న రైతులతో పామ్ ఆయిల్ పంటపై అవగాహన సదస్సు నిర్వహించిన ఉద్యానవన విస్తరణ అధికారి ఎన్.అనిల్ కుమార్. రైతులకు ఆయిల్ ఫామ్ పంట యొక్క ప్రాముఖ్యత, మార్కెటింగ్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కనీసం రెండు ఎకరాలైన ఆయిల్ వైపు మొగ్గు చూపాలని కోరారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో గంగాధర్ గారు, పామాయిల్ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 24 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్గటూర్ నూతన ఎస్సైగా పి ఉదయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**సూర్య ఎండపల్లి/వెల్గటూర్**



వెల్గటూర్ నూతన ఎస్సైగా పీ. ఉదయ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఆర్ ఉమాసాగర్ జగిత్యాల రూరల్‌కు బదిలీ అయిన విషయం విధితమే కాగా నేడు బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఉదయ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడుతామని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం జోగినపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణం పూర్తయి గ్రామానికి చెందిన పసుల అన్నపూర్ణ కృష్ణల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని అన్నపూర్ణను అభినందించారు నియోజకవర్గంలో మరిన్ని ఇల్లు త్వరలోనే మంజూరు కానున్నట్టుజువ్వడి కృష్ణారావు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెనుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్, ఇంద్రల హరీష్, అశోక్, సైదు గంగాధర్, భల్వాన్త్ రెడ్డి, మహేష్, జనార్దన్, రాహుల్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న నియోనాటల్, 108అంబులెన్స్‌ను సోమవారం జిల్లా ప్రభుత్వ సుపత్రి సూపరింటెండెంట్ డా.కృష్ణమూర్తి, జిల్లా మేనేజర్ ఆశోద ఐలయ్య తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో ఉన్న ఇన్క్యూబేటర్, వెంటిలేటర్, మల్టీఛానల్ మానిటర్‌తో పాటు ఇతర వైద్య పరికరాల పనితీరు, ఆక్సిజన్,అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే మందులను,పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.అత్యవసర పరిస్థితుల్లో అన్ని వేళల అందుబాటులో ఉండి మరింత మెరుగైన సేవలు అందించాలని సిబ్బంది కి సూచించారు.వారి వెంట డా.సునీల్, జిల్లా 108 సిబ్బంది చంద్రశేఖర్, కుమారస్వామి, సాగర్, మమత తదితరులు ఉన్నారు.

## జాబితాపూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా గంగాధర్

**సూర్య జగిత్యాల రూరల్**

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో సోమవారం శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సంఘం సభ్యుల ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి.అధ్యక్షులుగా చిత్తారి గంగాధర్ (రెడ్డి), ఉపాధ్యక్షులుగా అరే రాయరాం, క్యాషియర్‌గా ఆరే రాజిరెడ్డి (గంగన్న) రైటర్‌గా కొలగాని నరేష్, కార్యవర్గ సభ్యులుగా కొక్కు శ్రీనివాస్, ఆదే నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మున్నూరు కాపు సంఘ అధ్యక్షులుగా ఎన్నుకున్న మున్నూరు కాపు ఆత్మీయులకు కృతజ్ఞతలు తెలియజేసి సంఘ అభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోడేటి లింగారెడ్డి, కొక్కు తిరుపతి, అరే తిరుపతి, అరే గంగన్న, గాజుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 18 నవంబర్ 2025 5


# ఆయిల్ ఫామ్ తో అధిక లాభాలు

- మేడారం పాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి

సూర్య ధర్మారం

రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక లాభాలు పొందాలని మేడారం సహకార సంఘం అధ్యక్షులు ముత్యాల బలరాం రెడ్డి అన్నారు. పెద్దపెల్లి జిల్లా కాలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం రోజున ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన ఆయిల్ పంట సాగు విస్తీర్ణం పెంచడం కోసం వ్యవసాయ ఉద్యాన, సహకార శాఖ ఆధ్వర్యంలో ధర్మారంలో రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ముత్యాల బాలరాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తమ సొసైటీ పరిధిలోని గ్రామాల్లో ఈ రబి సీజన్ కు 100 ఎకరాల్లో పామాయిల్ పంట సాగు చేపడుతామని రైతులు కొత్తతరం పామాయిల్ పంటను సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని తన సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ముందుకు రావాలని ఆయిల్ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పండించిన పంటను అమ్ముకోవడానికి ఎటువంటి ఇబ్బందులు ఉండని




పంట ఆయిల్ పామ్ పంట అని ఇప్పటికే మండలం లో 250 ఎకరాల సాగు చేస్తున్నామని మండలం లో2025-2026 సంవత్సరానికి గాను మరో 100 ఎకరాలకు పైగా పామాయిల్ పంట సాగు చేపట్టడం జరుగుతుందని రానున్న రోజుల్లో అధిక మొత్తంలో ఈ పంటను రైతులు సాగు చేయాలని పేర్కొనడం జరిగింది ఆయిల్ ఫామ్ లో అంతర పంటలుగా మొక్కజొన్న, పత్తి, వేరుశెనగ,అపరాలు సాగు చేయవచ్చని ఒక ఎకరా వరి పండించే నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ పామ్ పంటను పండించడం జరుగుతుందని అడవి జంతువులు కోతులు పక్షుల బెడద ఉండని పంట, పకృతి విపరీత్యాలు తట్టుకునే పంట ఆయిల్ పామ్ పంట మాత్రమే అని వివరించారు, మండల ఉద్యాన విస్తరణాధికారి బి మహేష్ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ నుండి రైతులకు 90 శాతం సబ్సిడీతో మొక్కలుఅందిస్తున్నామని 100% సబ్సిడీతో ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్పు పరికరాలు బీసీ సన్న చిన్న కారు రైతులకు 90% సబ్సిడీతో ఆయిల్ పామ్ పంటకు డ్రిప్పును అందిస్తున్నామని ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు నాలుగు సంవత్సరాలు ఉద్యాన శాఖ నుండి ప్రతి సంవత్సరం ప్రోత్సాహం అందిస్తామని పండించిన పంట అమ్ముకోవడానికి 6 నుంచి 8 నెలల్లో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రారంభమవుతుందని ప్రస్తుతానికి మార్కెట్లో టన్నుకు ఆయిల్ ఫామ్ గెల్ల ధర 19700 ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఏ అఖిల గారు ప్రాథమిక సహకార సంఘం కార్యనిర్వాహక అధికారి మల్లారెడ్డి. పాక్స్ వైస్ చైర్మన్ సమంతుల రాయమల్లు, మిట్ట తిరుపతి. మనిటరింగ్ అధికారి సత్యనారాయణ,తిరుమల అయిల్ కేమ్ ఇండియ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ ఫీల్డ్ స్టాఫ్ హరీష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్స్ సంక్షేమ బిల్లుకు యువజన కాంగ్రెస్ అభినందనలు

సూర్య యైటింక్లయిన్ కాలనీ



రామగుండం అభివృద్ధి ప్రదాత, శాసన సభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్సి ంగ్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహా రాల శాఖ మంత్రి దుద్దిల్ల నాయక త్వంలో గిగ్ వర్కర్స్ రిజిస్ట్రేషన్, సామా జిక భద్రత, సంక్షేమ 2025 బిల్లు సోమవారం రోజున రాష్ట్ర క్యాబి నెట్ ముందుకు రానుండగా యువజన కాంగ్రెస్ అభినందనలు తెలిపిం ది.2023 ఎన్నికల సందర్భంగా లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచి, అదే ప్రకారం గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం రూపొందించిన ఈ బిల్లు ఆమోద దశకు రావడం పట్ల ఇరిగి మహేష్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ బిల్లో భాగంగా గిగ్ వర్కర్ల కోసం ఆరోగ్య భీమా, ప్రమాద భీమా, ఉద్యోగ భద్రత, వారి పిల్లల సంక్షేమం వంటి కీలక అంశాలని ప్రభుత్వం ప్రవేశ పెట్టడం గమనార్హమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిగ్ వర్కర్లకు యువజన కాంగ్రెస్ తరఫున మహేష్ అభినందనలు తెలిపారు.

# 19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

నవంబర్ 19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణంలోని సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, పెద్దపల్లి జిల్లాలోని వయవృద్ధులందరూ సకాలంలో విచ్చేసి అంతర్జాతీయ వయవృద్ధుల దినోత్సవ వేడుకలలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు.

# రైతులకు బోనస్ బకాయి డబ్బులు చెల్లించాలి

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

రాష్ట్ర రైతులకు యాసంగి బోనస్ బకాయిలు వెంటనే చెల్లించి, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకంవేసేలా చర్యలు చేపట్టాలని భారతీయ జనతాపార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సోమ వారం కలెక్టరేటు ఎదుట నిరసన చేపట్టి, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్య దర్శి పల్లె సదానందం మాట్లాడుతూ, పంట చేతికొచ్చి మార్కెటులో తూకానికి సిద్ధంగా ఉన్నా, కొనుగోళ్ళ ప్రారంభించక పోవడంతో దళారులకు తక్కువ ధరకే ధాన్యం అమ్ముకోవా ల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వాపోయారు. కేవలం రాజకీయాలపైనే దృష్టి సారించకు ండా, రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సంక్షోభంపై, కాంగ్రెస్ ప్రభుత్వ ము



చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు పత్తిని విక్రయించే రైతులకు కపస్ మొబైల్ యాప్ నిబంధన సడలించాలని, రైతులు పత్తి ఎప్పుడు తీసుకువస్తే అప్పుడు కొనుగోలు చేసే అవకాశం ఇవ్వాల న్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు గుప్పిం చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు రైతులను దగా చేస్తున్నదని విమర్శించారు. జిన్నింగ్ మిల్లులపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వలన మిల్లులు ప్రారంభం కాకపోవడం రైతుల విక్రయాలకు ఆటంకంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి మోట్ట ం నర్సింగం, శివంగారి సతీష్, సోషల్ మీడియా కన్వీనరులు అక్కెపల్లి క్రాంతికుమార్, వెల్లంపల్లి శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు శిలావేరు ఓదెలు, జంగా చక్రధర్ రెడ్డి, భూషణవేణి శ్రీనివాస్ గౌడ్, పర్వసమయ్య, మొర మనోహార్, మంథని కృష్ణ, కసనగొట్టు విజయ్, బండ కరుణాకర్, జెట్టి రాజు, సాయి, పెండ్యాల కుమార్, రెవెల్లి సందీప్, కొప్పుల శ్రీను, వేల్పుల లక్ష్మీనారాయణ, ముస్త్యాల సంతోష్, బొంకురు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బంధం పల్లి లో ప్రమాదం

- మొట్లపల్లిలో విషాదం

సూర్య కాల్వ శ్రీరాంపూర్



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బంధంపల్లి రాజీవ్ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి రిటైర్డ్ కార్మికుడు కట్ల మల్లయ్య( 70) అనే వ్యక్తి మృతి చెందడంతో మోట్లపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మల్లయ్య మృతి సంఘటన సమాచారం తెలుసుకున్న బంధువులు మొట్లపల్లి గ్రామం నుండి సంఘటన స్థలానికి బయలుదేరి వెళ్లారు. కాగా మల్లయ్య స్వగ్రామానికి ఎప్పుడు వచ్చిన గ్రామస్తులు అందరితో బంధుమిత్రులతో కలిమిడిగా ఉండేవాడని అందర్నీ ఆప్యాయంగా పలకరించేవాడని గుర్తు చేసుకున్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మల్లయ్య మృతి పట్ల మాజీ సర్పంచులు తులా మనోహార్ రావు, గోనే శ్యామ్, ముద్దసాని స్వరూప రాజయ్య, మల్లమ్మ,మాజీ ఎంపీటీసీ కౌసల్య శంకర్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలి

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు ఈనెల 25 లోగ దరఖాస్తు సమర్పించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు సోమవారం తెలిపారు.2025-26 సంవత్సరానికి చేప పిల్లల పంపిణీ కొరకు ఆసక్తి గల చేప పిల్లల సరఫరాదారులు పెద్దపల్లి జిల్లా టెండర్లలో పాల్గొనుటకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరము అనగా 2025-26 సంవత్సరానికి చేపపిల్లల సరఫరా నిమిత్తము e-ప్రొక్యూర్మేంట్ ప్లాట్ ఫాం, తెలంగాణ ద్వారా బిడ్డు ఆహ్వానించడం జరిగిందని అన్నారు. నవంబర్ 18 నుండి బిడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చుని, నవంబర్ 19న ప్రీ బిడకు సంబందించిన మీటింగ్ అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు పెద్దపల్లి గారి చాంబర్ లో జరుగుతుందని, నవంబర్ 21 ఉదయం 10:30 గంటల నుంచి నవంబర్ 25 మధ్యాహ్నం మూడు గంటల వరకు బిడ్ దాఖలు చేయవచ్చని తెలిపారు.

# లలితా దేవి కుటుంబ సభ్యులకు పరామర్శ

- కన్నీటి పర్వంతమైన లలితా దేవి శిష్యులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ సర్పంచ్ ఈద సత్యనారాయణరెడ్డి సోదరీమణి విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు కాల్వ లలితా దేవి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులోని



నివాసంలో మృతి చెందారు. కాగా హైదరాబాదులోని వారి నివాసంలో గంగారం గ్రామ స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తమ గురుమూర్తి కాల్వ లలితా దేవి రెడ్డి బోధించిన రోజులను గుర్తుచేసుకొని పాత జ్ఞాపకాలను స్మరించుకొని శిష్యులైన వారు కన్నీటిపర్వంతమయ్యారు. లలితా దేవి కుమారులు కాల్వ రాజగోపాల్ రెడ్డి, కాల్వ వెంకటేశ్వర్ రెడ్డి లను పరామర్శించిన వారిలో నాయకులు బాలే శివప్రసాద్ ,బీర ఓదెలు, రానవేన రామస్వామి, కొనుకటి శ్రీకాంత్, బండారి సంపత్ తదితరులు ఉన్నారు.

# వాగు పైన వంతెన నిర్మించాలని వినతి

సూర్య - పెద్దపల్లి రూరల్



మండలంలోని స్టేషన్ కొత్తపల్లి గ్రామంలోని తేనుగుపల్లి చిన్నవాగు పైన వంతెన నిర్మించాలని బాలసాని లెనిన్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. నిత్యం వ్యవసాయ పనులకు రైతులు అటూ ఇటూ దాటడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు .వర్షాకాలంలోనైతే మహిళ రైతులు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని, వెంటనే ఇప్పటికైనా దానిని నిర్మాణం చేపట్టి ప్రజలకు రైతులకు సహకరించాలని లెనిన్ కోరారు .

# సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాల జాత

## - చిగురుమామిడి మండల కేంద్రంలో మండల నాయకత్వ జాతకు స్వాగతం పలికింది

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం,సిపిఐ 100 ఏళ్ల ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రచార జాతా లు జరుగుతున్నాయని, జోడేఘాట్ నుండి ప్రారంభమైన యాత్ర భద్రాచలం వరకు కొనసాగుతుందని, ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తా వద్ద మండల నాయకత్వం జాతకు స్వాగతం పలికింది. బస్టాండ్ చౌరస్తా లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ వందేళ్ళ ప్రజా ఉద్యమాల చరిత్ర, ఎంతో మంది త్యాగ ధనుల, పోరాట యోధుల త్యాగాలను రాష్ట్ర వ్యాప్తంగా వివరించి ప్రజోద్యమాల చరిత్ర కలిగిన సిపిఐ వందేళ్ళ బహిరంగ సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగుతుందని దానిని విజయవంతం చేయాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. దేశంలోబిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి హామీలు అమలు చేయలేదని, సిస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రజలకు పంచుతానని గొప్పలు చెప్పారు తప్ప ఒక్క రూపాయి కూడా తెచ్చి ఇవ్వలేదని, అంబానీ, ఆదానీలకు లక్షల కోట్ల సంపాదన ఎలావచ్చిందని అన్నారు. ఎన్నికలప్పుడే హిందువులు బిజెపికి గుర్తుకు వస్తారని, హిందువుల సెంటిమెంట్ తో బిజెపి రాజకీయాలు చేస్తోందని, కానీ హిందువులకు అనాగారిన వర్గాలకు అవమానాలు జరుగుతుంటే ఏ ఒక్క బీజేపీ నాయకుడు కూడా స్పందిస్తలేరని,ఈ ప్రాంత ఎంపీగా, కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ కుమార్ పదేపదే హిందువుల గురించి మాట్లాడటమే తప్ప వారి సంక్షేమానికి ఏమాత్రం కృషి చేయడం లేదని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని కమ్యూనిస్టు శ్రేణులపై ఉందన్నారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ వందేళ్ళ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని వందేళ్ళ సిపిఐ ఉద్యమ చరిత్రలో ఎన్నో విజయాలు ఉన్నాయని, దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమించిందని, భూసంస్కరణల చట్టం, అటవీ హక్కుల చట్టం, రాజభరణాల రద్దు, ఉపాధి హామీ పథకం,సమాచార హక్కు చట్టం లాంటి ఎన్నో ప్రజా ఉపయోగకర చట్టాలను తీసుకురావడంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు.డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ జరగనుందని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ జాతా లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా,డి.హెచ్.పి.ఎస్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి, బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్,మావురపు రాజు, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,తెరాల సత్యనారాయణ,మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ,పైడిపల్లి వెంకటేష్‌తో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కెప్టెన్ లక్ష్మికాంతరావు జన్మదిన వేడుకలు

**- కేక్ కటింగ్ - రక్తదానం**

**సూర్య కరీంనగర్**

రాజ్యసభ మాజీ సభ్యుడు, మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు టి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు అమరావతి సలీం ఆధ్వర్యంలో కరీంనగర్లో ని తెలంగాణ చౌక్‌లో సోమ వారం ఘనంగా జరిగినాయి. జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్. జిల్లా అధ్యక్షులు జి.వి. రామక్రిష్ణరావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్,జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపాల్ రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు అమరావతి సలీంలు, బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేయడం జరిగినది. అనంతరం కెప్టెన్ జన్మదిన సందర్భంగా ఇక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణా రావు, హరిశంకర్, రవీందర్ సింగ్‌లు మాట్లాడుతూ తెరాస ఆవిర్భావం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కె.సి.ఆర్. వెన్నంటే ఉన్న కెప్టెన్ లక్ష్మికాంతరావు రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారు. రాష్ట్ర అభివృద్ధి, జిల్లా అభివృద్ధిలో టి.ఆర్.ఎస్. పార్టీ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని యువతరం నాయకులకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి సలీంతో పాటు మాజీ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు, టి.ఆర్.ఎస్. నాయకులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు చొల్లేటి కిషన్ రెడ్డి కుటుంబాన్ని సోమవారం హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కిషన్ రెడ్డితో తనకున్న అనుబంధాన్ని వారి కుటుంబ సభ్యులతో కౌశిక్ రెడ్డి పంచుకున్నారు. కిషన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని, వ్యక్తిగతంగా తనకెంతో ఆయనతో అనుబంధం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ స్టేజ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన కెల్లం శ్రీనివాస్ (18) చనిపోయారు. హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళ్తున్న టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి శ్రీనివాస్ వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీ కొట్టడంతో టిప్పర్ వెనుక చక్రం కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## పోలీస్ అధికారులకి హెల్త్ చెకప్ కొరకు ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంప్

**సూర్య కరీంనగర్**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో పట్టణ ఆరోగ్య కేంద్రం కట్ట రాంపూర్ వైద్యాధికారి, స్టాప్ వారిచే అస్త్ర కన్వర్షన్ లో అందరూ పోలీస్ అధికారులకి హెల్త్ చెకప్ కొరకు ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంప్ నిర్వహించ అయినది.ఇందులో మొత్తం 50 మంది మహిళా పోలీసు అధికారులు రొమ్ము, నోటి క్యాన్సర్ కోసం పరీక్షించబడ్డారు. అందరికీ అభా కార్డులను క్రియేట్ చేయడం జరిగింది. అందరికీ CBP, Vit-D, కాల్షియం, Lipid ప్రొఫైల్, అధిక రక్తపోటు, డయాబెటిస్ పరీక్షలు, అన్ని మహిళా ఆరోగ్య ప్రొఫైల్ పరీక్షలు వంటి బేసిక్ ల్యాబ్ పరీక్షలను నిర్వహించడం జరిగింది.ఇందులో 9 మంది రక్తహీనతతో బాధపడుతున్నట్లు తేలింది. 4 గురు మూత్రనాళం సంబంధిత ఇన్ఫెక్షన్లతోనూ,3 గురు థైరాయిడ్ కేసెస్, 3 గురు బ్రెస్ట్ లంప్ కేసులను గుర్తించడం జరిగింది.ఇతర పరీక్షలకి రక్త శాంపిల్ లను ల్యాబ్‌కి పంపించడం జరిగింది.ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్, కాల్షియం, విటమిన్ ఏ అండ్ డి మాత్రలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణతో పాటు పిఓడిటిటి డాక్టర్ ఉమాశ్రీ,పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, పట్టణ ఆరోగ్య కేంద్రం కట్టరాంపూర్ వైద్యాధికారి డాక్టర్ నవ్య, వారి స్టాప్, మహిళా పోలీస్ అధికారులు అందరూ పాల్గొనడం జరిగింది.

## కొత్తపల్లి రామాలయ భూములు స్వాధీనం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సచ్చిదానంద ఆశ్రమం రామాలయ భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఏవో సుధాకర్‌కు వినతిపత్రం అందజేసింది. సర్వే నం.278/5లోని ఆలయ ప్రభుత్వ భూములు ప్రైవేట్ సంస్థలకు లీజుకు ఇవ్వడం, కందకం పూడ్చివేయడం వంటి అక్రమాలు జరుగుతున్నాయన్నారు. భూములపై సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూములను రక్షించాలని, పక్కనున్న కుంట శికం భూమినీ హద్దు నిర్ణయాలతో కాపాడాలని, పేదలకు ఇంద్రమ్మ ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని, కందకం పూడ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సంఘం డిమాండ్ చేసింది. కార్యక్రమంలో అధ్యక్షుడు కవ్వంపల్లి అజయ్, ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నుండి శబరిమలకు ఆర్టీసి బస్సు సౌకర్యం

**సూర్య, హుజురాబాద్**

అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం హుజురాబాద్ పట్టణం నుండి శబరిమలకు హుజురాబాద్ ఆర్టీసి డిపో సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసిందని హుజురాబాద్ డిఎం అమర్నాథ్ అన్నారు. జనవరి 1న రెండు గంటలకు హుజురాబాద్ నుండి ప్రారంభమై కానిపాకం, గోల్డెన్ టెంపుల్, కంచి కామాక్షి, అరు ణాచలం, మధురై, శబరిమల, పళని, శ్రీకాళహస్తి లకు వెళుందని ఆయన అన్నారు. ఒకరికి 7,500 రూపాయల టికెట్ చార్జీ తీసుకోవడం జరుగుతుందని, బుక్ చేసుకునేవారు 9959225924 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన అన్నారు.

## డాక్టర్ పడాల తిరుపతి రచించిన పుస్తకావిష్కరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), బోటనీ విభాగం ఆధ్వర్యంలో మైక్రో బియల్ డైవర్సిటీ, ఎర్లీ ల్యాండ్ ప్లాంట్స్ అనే శీర్షికతో బి.ఎస్.సి. ఫస్ట్ సెమిస్టర్‌కు సంబంధించిన బోటనీ పుస్తకాన్ని ఘనంగా విడుదల చేశారు.ఈ పుస్తకానికి సంపాదకులు శాస్త్రీ తదూరి, రచయిత డా. పడాల తిరుపతి కాగా, దీన్ని డివిఎల్పీ పబ్లికేషన్, మీరట్ (ఉత్తరప్రదేశ్) నుండి ప్రచురించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. మాధురి ప్రచురణాధికారి అశోక్ కుమార్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని బోటనీ విభాగాధిపతి డా. తిరుకొవెల శ్రీనివాస్ సారథ్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డా. రాధాకృష్ణ, డా. పడాల తిరుపతి, ఎం.డి. తాహెర్ హుస్సైన్, కళాజ్యోతి, డా. బూంగా తిరుపతి, తజుద్దీన్, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు పుస్తక రచయిత, సంపాదకులను అభినందిస్తూ విద్యార్థుల ప్రయోజనార్థం ఇలాంటి విశిష్ట గ్రంథాలు మరిన్ని వెలువడాలని ఆకాంక్షించారు.

## ఓపెన్ స్కూల్ సొసైటీలో కోటి రూపాయలకు పైగా భారీ కుంభకోణం

**- AIFB జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఓపెన్ స్కూల్ సొసైటీలో కోటి రూపాయలకు పైగా భారీ కుంభకోణం జరిగినట్లు ఆరోపిస్తూ, మాజీ కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావుపై అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు జి. ప్రశాంత్‌కుమార్ కలెక్టర్‌కి ప్రజా వాణిలో పిర్యాదు చేశారు. 2021-2025 మధ్య పిసిపి స్టడీ సెంటర్ క్లాసులకు ప్రభుత్వంచే ప్రతి సెంటర్‌కు విడుదలైన రూ.30,000లో 60% అక్రమంగా వసూలు చేయడమే కాకుండా, ప్రభుత్వం-ప్రైవేటు మొత్తం 180 ఓపెన్ స్కూళ్లలో ఒక్క అడ్మిషన్‌కు రూ.100 నుంచి రూ.200 వరకు కేటాయింపుల పేరుతో కోటి రూపాయలకు పైగా దోచుకున్నారని ఆరోపించారు. స్టడీ సెంటర్లకు ఇవ్వాల్సిన పాఠ్య పుస్తకాలను సరైన విధంగా పంపిణీ చేయకుండా అమ్ముకున్నాడని కూడా తెలిపారు. పిర్యాదు స్వీకరించిన కలెక్టర్ డీఈఓతో ఎంక్వైరీ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నాగేశ్వర్‌రావు అక్రమ సంపాదనతో ప్లాట్లు, ఇండ్లు, భూములు కొనుగోలు చేసినట్లు ఆరోపించిన శేఖర్, ఈ వ్యవహారంపై రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్, ఆదాయపన్ను శాఖ, ఏసీబీకి కూడా ఫిర్యాదు చేస్తామని, ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## పోయిన ఫోన్ అప్పగింత

**సూర్య కరీంనగర్**



చల్లూరుకు చెందిన మొహమ్మద్ బహవుద్దిన్ అనే వ్యక్తి ఏప్రిల్ ఒకటివ తేదీన తన ఫోను కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో పోగొట్టుకొని రూరల్ పిఎస్‌లో ఫిర్యాదు ఇవ్వగా ఆ ఫోనును సిఈఐ ఆర్ టెక్నాలజీ ద్వారా ములుగులో ఉన్నదని కనుక్కొని రికవరీ చేయడం జరిగింది.సోమవారం రూరల్ పిఎస్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి అట్టి ఫోనును సంబంధిత యజమాని అయిన బహవుద్దిన్‌కు అప్పగించారు, అట్టి ఫోనును రికవరీ చేయడంలో కృషిచేసిన కానిస్టేబుల్ విశ్వతేజను రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అభినందించారు.

## సుల్తానాబాద్ ఎస్సై శ్రవణ్ కుమార్ బదిలీ

**- నూతన ఎస్సైగా చంద్ర కుమార్**

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిహెచ్. శ్రవణ్ కుమార్‌ను బదలీ చేస్తూ రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. శ్రవణ్ స్థానంలో రామగుండం సీసీఆర్‌బిలో పనిచేసిన పి.చంద్ర కుమార్‌ను సుల్తానాబాద్‌కు బదలీ చేశారు. శ్రవణ్ కుమార్ ను రామగుండం విఆర్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు చంద్ర కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు.

## పోలీసు కమిషనరేట్ ప్రత్యేక లోక్ అదాలత్‌లో 1280 కేసుల పరిష్కారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించి మొత్తం 1280 కేసులు సామరస్యంగా పరిష్కరించబడ్డాయని సీపీ గౌష్ ఆలం తెలిపారు. వీటిలో 257 ఎఫ్ఐఆర్ కేసులు, 23 ఈ-పెట్టి కేసులు, 1008 డ్రంకెన్ అండ్ డ్రైవ్ & మోటార్ వెహికల్ చట్టం కేసులు, 57 సైబర్ కేసులు ఉన్నాయి. సైబర్ కేసుల పరిష్కారంతో బాధితులకు సంబంధించిన వివిధ బ్యాంక్ ఖాతాలలో నిలిపివున్న 51,39,568 రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరిగిందని పేర్కొంటూ కేసుల పరిష్కారంలో శ్రమించిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బందిని సీపీ అభినందించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



కట్టరాంపూర్ లోని కార్తికేయ నగర్ కాలనీలో చాలాకాలంగా పెండింగులో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యను సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పనులకు శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ సాధారణ నిధులతో పాటు సుడా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని నగర సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు.స్థానికుల కోరిక మేరకు కార్తికేయ నగర్ నుండి అపూర్వ ఎంక్లేవ్ మీదుగా కట్టరాంపూర్ మెయిన్ రోడ్డు వరకు డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సయ్య,నెల్లి నరేష్,దన్న సింగ్,బత్తిని చంద్రయ్య,గంగుల దిలీప్,విఠల్ రెడ్డి, సూర్య నారాయణ, సత్యంరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో అవకాశం

**సూర్య కరీంనగర్**

కొత్తపల్లి: అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థులు డి. మోహన్ రెడ్డి (9వ తరగతి), సుశాంత్ (10వ తరగతి) ఎస్జీఎఫ్ అండర్-17 రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, సంస్థ తరపున అవసరమైన అన్ని వనరులు అందించి జాతీయస్థాయిలో Telangana రాష్ట్ర ప్రతిష్ఠ పెంచేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. విజేతలకు పుష్పగుచ్ఛాలు, అర్హత పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్డస్, డాయాగ్నొస్టిక్ కేంద్రాలను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**సూర్య కరీంనగర్**




వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ స్పెషల్ డ్రైవ్ టీం సభ్యులతో కలిసి కరీంనగర్ పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్‌లను, డయాగ్నొస్టిక్ కేంద్రాలను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో వారు నిర్వహించే రిజిస్టర్లు, పేషెంట్ అనుమతి పత్రాలు, కేస్ రికార్డ్స్, సంబంధిత డాక్యుమెంట్స్, ఫామ్ (F) పత్రాలు అన్ని తనిఖీ చేయడం జరిగింది.గర్భస్థపూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ(లింగ ఎంపిక నిషేధ చట్టం) చట్టము1994, నిబంధనలు 1996 మరియు మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ చట్టం, అసిస్టెంట్ రిప్రొడక్టివ్ టెక్నిక్స్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీ సమయంలో ప్రత్యేక వైద్య నిపుణులైన గైనకాలజిస్టు, ఇతర క్వాలిఫైడ్ స్పెషలిస్టు ల ఒరిజినల్ సర్టిఫికెట్స్, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ను వెరిఫై చేయడం జరిగింది.ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయన్నారు. ఈ తనఖి కార్యక్రమంలో పిఓ డిటిటి డాక్టర్ ఉమాశ్రీ, పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సనజవేరియా, సయ్యద్ సాబీర్, ఇజాస్, మతిన్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ కళాశాలలో రికమినెంట్ డిఎన్ఎ విస్తరణ ఉపన్యాసం

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ ప్రభుత్వ ఎస్ఆర్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఆటోనమస్) సూక్ష్మజీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "డీఎన్ఏ నుండి పునసంయోజక డిఎన్ఎ వరకు శాస్త్రీయ ప్రయాణం" అంశంపై విస్తరణ ఉపన్యాసం గురువారం నిర్వహించారు. జడ్చర్ల బి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాం. అళ్ళుల మాధిరి ప్రధాన వక్తగా పాల్గొని డిఎన్ఎ నిర్మాణం, మాలిక్యులర్ బయాలజీ యంత్రాంగాలు, రిస్ట్రిక్షన్ ఎంజైమ్స్, వాహకాలు, జీన్ క్లోనింగ్, రికమినెంట్ డిఎన్ఎ టెక్నాలజీ అభివృద్ధి మరియు బయోటెక్నాలజీలో దాని వినియోగాలపై విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. ఉపన్యాసంలో బయాలజీ విద్యార్థులు భారీగా పాల్గొని ప్రశ్నోత్తరాల్లో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం విభాగాధిపతులు డా.రౌతు రాధాకృష్ణన్,డా. సతీష్ వక్తను సన్మానించారు.కార్యక్రమంలో అధ్యాపకులు డా. పడాల తిరుపతి, మృదులు, లత, డా.బుంగా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri. **A.R.RATHI.**

Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.

**VERSUS**

**Opponents:** **Opponents: Anagandula Thirupathi s/o:Lingaiah and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/JGT277/2024 | **1.Anagandula Thirupathi s/o: Lingaiah** R/0:H.no:1-64/42/3, Chendoli, Mandal Gollapalle, Sub district: Gollapalle, District: Jagitial. | **1. Anagandula Thirupathi s/o: Lingaiah**R/0:H.no:1-64/42/3, Chendoli, Mandal Gollapalle, Sub district: Gollapalle, District: Jagitial. **2. Kadari Chiranjeevi s/o: Papaiah** R/o.H.no: 18-2-2, Addaguntapalli,Godavarikhani , Ramagundam mandal, Dist: Peddapalli | **22/11/2025** | **Rs.18,75,673/-** |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd; Nanded, State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 22/11/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, Sahakarsurya, 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

Seal of Arbitral Tribunal

**A.R.RATHI.**
**ARBITRATOR**

**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri. **A.R.RATHI.**

Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.

**VERSUS**

**Opponents:** **Kumbham Sunitha w/o:Santhosh and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/PDP299/2024 | **1.Kumbham Sunitha w/o:Santhosh** Ro.H.no 2-7-38/B/1, Tenugawada, Peddapalli, Tq. Dist: Peddapalli. Tenugawads | **1. Kumbham Sunitha w/o: Santhosh** R/o.H.no 2-7-38/8/1, Tenuguwada, Peddapalli, Tq. Dist: Peddapalli. **2.. Medisbetti PrRamaswamy** H.No. 4-5-126, Subhash magar, Peddapalli, Tq. Dist. Peddapalli. **3.Kumbham Santhosh kumar so: Komuralah** R/o.H.no 2-7-38/8/1, Tenuguwada, Peddapalli, Tq. Dist: Poddapalli. | **22/11/2025** | **Rs.6,48,518/-** |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd; Nanded, State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 22/11/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, Sahakarsurya, 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

Seal of Arbitral Tribunal

**A.R.RATHI.**
**ARBITRATOR**

## జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోటీలు - 2026

**సూర్య కరీంనగర్**

రాష్ట్ర యువజన, క్రీడా శాఖ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్, కరీంనగర్ అనుమతితో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి, కరీంనగర్ జిల్లా వారి ఆధ్వర్యములో ప్రతి సంవత్సరము గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని 15-29 సంవత్సరముల మధ్య వయస్సు కలిగిన యువత, విద్యార్థిని, విద్యార్థులు లోని కళనైపుణ్యాలను, సాహిత్య పాటనాలను వెలికి తీసి ప్రోత్సహించుటకు, మన సంస్కృతి సాంప్రదాయాలను, పరిరక్షించుటకు గాను (07) అంశాలలో యువత, విద్యార్థిని, విద్యార్థులు కు జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోటీలు, సైన్స్ మేలాను ఈ నెల 21న శుక్రవారం రోజున డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించుచున్నాము అని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి తెలియజేశారు.ప్రభుత్వ ఆదేశముల ప్రకారం, జిల్లా స్థాయిలో యువత, విద్యార్థిని, విద్యార్థులుకు పోటీలను నిర్వహించి ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన అభ్యర్తులను రాష్ట్ర స్థాయి పోటీలకు, అక్కడ ప్రదమ స్థాయిలో నిలిచిన వారిని జాతీయ స్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక చేసి పంపించడం జరుగుతుంది. పోటీలలోని అంశములు: ఈ క్రింది అంశములు కేవలం భారతీయ సాంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి.1. జానపద నృత్యం (గ్రూప్ -10 మంది మించకుండా) 2. జానపద గేయం (గ్రూప్ -10 మంది మించకుండా) 3.కథ రచన 4. కవిత్వం 5. ఉపన్యాసం 6. పెయింటింగ్ 7. సైన్స్ మేలా పైన తెలిపిన ప్రదర్శనలలో పాల్గొనదలిచిన అర్హత, ఆసక్తి కలిగిన యువతీ యువకులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న యువజన అవార్డు గ్రహీతలు, యువజన సంఘాల నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు,జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ ,మెడికల్,ఫార్మా,పాలిటెక్నిక్ అన్నీ కళాశాల ల విద్యార్థిని, విద్యార్థులు వారి పేరు, వయస్సు, పుట్టిన తేది, పాస్ పోర్ట్ సైజ్ (2) ఫోటో లు,ఆధార్, అడ్రస్, ఫోన్ నెంబర్, ప్రదర్శన పేరు మొదలగు వివరములతో జిల్లా యువజన, క్రీడల కార్యాలయము, కరీంనగర్ నకు నేరుగా వచ్చి నమోదు చేపించుకొనగలరు. మిగిలిన వివరముల కొరకు 9704061725, 8008326913, 9640967943 నందు సంప్రదించగలరు. పై విషయమును మీ అమూల్యమైన మాధ్యముల ద్వారా ప్రచురించి ప్రసారం చేసి కరీంనగర్ జిల్లా వ్యాప్తముగా ఉన్న యువత, విద్యార్థిని, విద్యార్థులు పై పోటీలలో పాల్గొనేలా సహకరించగలరని జిల్లా యువజన, క్రీడ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 18 నవంబర్ 2025

# సర్దార్ వల్లభభాయ్ పటేల్ కృషి ఫలితంగానే దేశ ఐక్యత సాధ్యమైంది

**- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ - ఉక్కు మనిషికి ఘన నివాళి**

**- కరీంనగర్‌లో యూనిటీ మార్చ్ నిర్వహణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సర్దార్ వల్లభభాయ్ పటేల్ కృషి ఫలితంగానే దేశ ఐక్యత సాధ్యమైందని, ఆయన జీవితం ప్రతి యువకుడికి స్ఫూర్తిగా నిలవాలి అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.ప్రధాని మోదీ పిలుపుపై దేశవ్యాప్తంగా యూనిటీ పాదయాత్రలు జరుగుతున్నట్లు తెలిపారు.సోమవారం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల వద్ద యూనిటీ మార్చ్ ఘనంగా నిర్వహించబడింది. హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, అనంతరం విద్యార్థులతో ఐక్యత ప్రతిజ్ఞ చేయించి, ప్రత్యేక ఆహ్వానితులతో కలిసి పాదయాత్రను ప్రారంభించారు.




ఒగ్గుడోలు కళాకారులతో సాగిన ఈ పాదయాత్ర కోర్టు చౌరస్తా-ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్-టవర్ సర్కిల్-కలెక్టర్ క్యాంప్ ఆఫీస్-బస్టాండ్ మీదుగా కళాభారతి వరకు కొనసాగింది. కార్యక్రమానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమాయిల్ అంజి రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ మాల్క కొమురయ్య, కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్, కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం ఐపీఎస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫోల్ దేశాయ్ ఐఏఎస్, మై భారత్ జిల్లా యువజన అధికారి ఎం. వెంకట్ రాంబాబు, బి. రవీందర్, జి. శ్రీనివాస్, మాడా వెంకటరెడ్డి, డి. సంపత్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గంగాధర్, డివైఎస్ఓ శ్రీనివాస్‌తో పాటు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్-ఎన్సిసి అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, భారత్ స్కౌట్స్ & గైడ్స్ విద్యార్థులు సహా దాదాపు 800 మంది పాల్గొన్నారు.





# రసాయనిక ఎరువులు తగ్గించాలి

**- పంట మార్పిడి చేయాలి - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

తరచూ వరి సాగు వల్ల రసాయనిక ఎరువుల వాడకం పెరిగి భూసారం దెబ్బతింటున్నదని, పంటల మార్పిడి వల్ల భూములు సౌడు భూములుగా మారే అవకాశం లేదని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని అప్పన్న పేట సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం సహకార వారోత్స వాలను పురస్కరించుకొని ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి, రంగాపూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యం లో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ వేసుకుంటే మూడు సంవత్సరాల శ్రమ అనంతరం సుదీర్ఘ కాలం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, విపరీతమైన లాభాలు వస్తాయని అన్నారు . ఫామ్ ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా మన దేశంలోనే ఉత్పత్తి అయ్యేవిధంగా రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల నుండి కూడా ఆయిల్ ఫామ్ పంట తట్టుకుం టుందని చెప్పారు. రసాయనిక ఎరువుల వాడ కాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ వాడాలని ఆయన రైతులకు పిలుపుని చ్చారు. కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్, మండల అధికారఅలివేణిణి డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# పేదోడి చిరకాల వాంఛ సాకారం

**- అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం**

**- ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

పేదల చిరకాల కల సాకారం అయిందని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం లోని ధర్మారం లో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడు ఇప్ప వేణు-శిరీష గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఇందిరమ్మ ఇల్లు దంపతులకు నూతన వస్త్రాలను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో గడిచిన గత పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయిందని అన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన కనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించడంతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం కల నెరవేర్చిందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలతో పాటు పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని,తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,ఎంపిడిఓ స్నిగ్ధ,తహశీల్దార్ వరలక్ష్మీ,ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న గౌడ్, నాగభూషణం,అజీమ్ పాషా, నాయకులు ఇప్ప రాములు, అబ్దుల్ రషీద్, వీరవేని తిరుపతి యాదవ్,నూగురి గణేష్,గంగుల ఎల్లయ్య,వెలిశాల శ్రీనివాస్,బాధవేని బాలరాజు, బొర్ర రవీందర్,భాస్కర్ రావు, శోభన్,అతికం శ్రీనివాస్ గౌడ్,పాకాల వినయ్ గౌడ్,జగిడి బాపు రెడ్డి,నక్క పర్శరాములు,శివరాత్రి శ్రీను ,ఏఈ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంల గోదాము తనిఖీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేశారు.ప్రతినెల ఈవీఎం ల తనిఖీ లో భాగంగా గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ ఏవో హాకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 149 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 43, హౌసింగ్ శాఖకు 35, డీఆర్డీఏకు 12, ఎస్డీసీకి 11, విద్య శాఖ, సంక్షేమ అధికారికి 7చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, నీటి పారుదల శాఖకు నాలుగు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి కి 3, లీడ్ బ్యాంక్ మేనేజర్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, డీసీఎస్ఓ, మైనింగ్ శాఖ, మైనార్టీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, ఆర్ టీ సీ సిరిసిల్ల, ఎంపీడీఓ కోనరావుపేట, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు

# పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ధర్మారం మండలంలోని వివిధ ప్రాజెక్టుల కింద చేపట్టిన ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధర్మారం మండలానికి సంబంధించి నీటిపారుదల పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మారం మండలం బొమ్మారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా రెండు కాల్వలు నిర్మిస్తే మిగిలిన భూమికి సాగునీరు అందే అవకాశం ఉందని, దీనికి సంబంధించి సర్వే పూర్తి చేసి భూ సేకరణ ప్రతిపాదనలు, సిద్ధం చేయాలని అన్నారు.ధర్మారం మండలంలో నీటి పారుదల ప్రాజెక్టు సంబంధించి ఆయకట్టు సాగు నీరు అందించేందుకు వీలుగా అవసరమైన కాల్వల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయన.... చేతుల్లో శిలలు అందమైన శిల్పాలు

## - అబ్బుర పరుస్తున్న శ్రీనివాస్ శిల్పకళా నైపుణ్యం




**సూర్య, హుజురాబాద్:**

**ఆయన పెద్దగా చదువుకోలేదు.... ఆయన చేతిలో శిలలు పడితే అవి అందమైన శిల్పాలుగా మారుతాయి..... నంది అయిన... హనుమంతుడైన.... పోచమ్మ అయిన... మహంకాళి అయినా.... బొడ్రాయి అయినా నవగ్రహాలైన అందంగా తయారవుతుంటాయి. రెండు అడుగుల విగ్రహం నుండి 21 అడుగుల భారీ విగ్రహం ఐనా ఆయన చేతుల్లో తయారు కావాల్సిందే... అలాంటి అపురూప శిల్పకళాకారుడే హుజురాబాద్ కు చెందిన కంది శ్రీనివాస్.**

### - అపురూప కళాకారుడు....

హుజురాబాద్ పట్టణంలో నివసించే కంది సురేష్ తన జీవనోపాధి కోసం రోళ్ళు తయారు చేసి విక్రయించేవాడు. ఆయన కుమారుడైన శ్రీనివాస్ బాల్యంలో పెద్దగా చదువుకోకపోయినా తండ్రి ద్వారా శిల్ప కళ పై మక్కువ పెంచుకొని వరంగల్ లో శిల్పాలు తయారు చేసి విక్రయించే గురువు సుందర్ వద్దకు వెళ్లి పని నేర్చుకున్నాడు. అక్కడ పదేళ్ల పాటు శిల్పాలు చెక్కడంలో పరిణితి పొందడమే కాకుండా తమిళనాడులోని మహాబలిపురంలో సైతం తన కళకు మెరుగులు దిద్దుకున్నాడు. శిల్పకళలో నైపుణ్యం పొందిన తర్వాత హుజురాబాద్ పట్టణ శివారులో శిల్పాలు చెక్కే కేంద్రాన్ని ఏర్పాటు చేశాడు. అనతి కాలంలో తన నైపుణ్యంతో హుజురాబాద్ ప్రాంతం కాకుండా వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా శిల్పాలు చెక్కడానికి ఆర్డర్లు ఇస్తున్నారు. ఇటీవల అమెరికాలో నూతనంగా నిర్మించిన వినాయక దేవాలయంలో శ్రీనివాస్ చెక్కిన నంది విగ్రహం ఏర్పాటు చేశారు. బొడ్రాయి, పోచమ్మ, దుర్గాదేవి, శ్రీకృష్ణుడు, వెంకటేశ్వర స్వామి లాంటి దేవతల విగ్రహాలతో పాటు అంబేద్కర్, గాంధీ, గురునానక్ విగ్రహాలను సైతం తయారు చేస్తున్నాడు. తన శిల్పకళా కేంద్రంలో తనతో పాటు తమిళనాడు నుండి వచ్చిన 20 మంది శిల్పులు కూడా వివిధ శిల్పాలు చెక్కడంలో సహకరిస్తున్నారు. అందమైన శిల్పాలు చెక్కడానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి శిలలను తెప్పించడం జరుగుతుందని, రెండు నెలల నుండి ఆరు నెలల మధ్య ఒక శిల్పం చెక్కడానికి సమయం పడుతుందని శిల్పి కంది శ్రీనివాస్ అన్నారు. ఏది ఏమైనా తన నైపుణ్యంతో అద్భుతమైన శిల్పాలు చెక్కుతున్న శ్రీనివాస్ ను పలువురు అభినందిస్తున్నారు.











# కూతురిని హత్య చేసి, కొడుకుపై హత్యాయత్నం చేసిన నిందితుడు అరెస్ట్

## - కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు పట్టివేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుమార్తెను హత్య చేసి, కొడుకుపై హత్యాయత్నం చేసిన కేసులో ప్రధాన నిందితుడు అనవేణి మల్లేష్ (38)ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. వాసవినగర్, వావిలాలపల్లి ప్రాంతంలో నివసిస్తున్న మల్లేష్ స్వగ్రామం లక్షెట్‌పేట మండలం, వెంకట్రావుపేట.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంమల్లేష్ భార్య పోసవ్వతో 2009లో వివాహం జరిగింది. హర్షిత్, హర్షిత పేర్లతో ఇద్దరు పిల్లలు. ఇద్దరూ మానసిక మరియు శారీరక అంగవైకల్యంతో బాధపడుతుండడంతో అనేక ప్రభుత్వ%-%ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించినా ప్రయోజనం లేకపోవడంతో నిందితుడు తీవ్ర వేదనకు గురయ్యాడు.నవంబర్ 15న మధ్యాహ్నం భార్య మార్కెట్‌కు వెళ్లిన సమయంలో ముందుగా పిల్లలకు కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలిపి ఇవ్వాలనుకున్నప్పటికీ వారు తాగకపోవడంతో విఫలమయ్యాడు. అనంతరం కాటన్ టవల్‌తో ఉరి వేసి కూతురు హర్షితను హత్య చేసాడు. కొడుకు హర్షిత్‌పై కూడా అదే విధంగా హత్యాయత్నం చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. అనంతరం టవల్ ముక్కలను పారవేసి ఇంటినుంచి పరారయ్యాడు.అపరాధం అనంతరం మల్లేష్ హైదరాబాద్ చేరుకుని లాడ్జ్‌లో బస చేశాడు. మంచిర్యాలలో తిరుగుతూ తలదాచుకునే ప్రయత్నం చేశాడు. గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పోలీసులు 17వ తేదీ ఉదయం కరీంనగర్ RTC బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న అతన్ని అదుపులోకి తీసుకున్నారు. కేసు Cr.No 439/2025, U/s 103(1), 109(1) BNS కింద నమోదు చేసినట్లు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు. నిందితుడి మొబైల్ ఫోన్, RTC టికెట్లు, ఘటనలో ఉపయోగించిన రెండు కాటన్ టవల్ ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

# నవంబర్ 19న జరిగే బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**సూర్య, వీణవంక:**

నవంబర్ 19న హుజురాబాద్ లో జరిగే బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ అధ్యక్షతన బిజెపి ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జీ నరసింహా రాజు హాజరై మాట్లాడుతూ నవంబర్ 19న హుజురాబాద్ లో పోలింగ్ బూత్ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారని, ఈ కార్యక్రమానికి వీణవంక మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు రాజు, మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, గౌడుగు వినోద్, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, అమృత ప్రభాకర్, అప్పని కొమురయ్య, మారం తిరుపతి రెడ్డి, దాసరపు శ్రీనివాస్, ఎల్లగౌడ్, కుమారస్వామి, మధునయ్య, స్వామి, దామోదర్, అశోక్, తోడేటి శ్రీనివాస్, రాకేష్ పాల్గొన్నారు.



# "ప్రజావాణి"కి 288 దరఖాస్తులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 288 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# టీడీపీ నేత కళ్యాడపు ఆగన్న మరణ వార్త నన్ను తీవ్రంగా కలిచివేసింది

## - రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్**

సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, అజాతశత్రువు, కాపు వాడకు చెందిన కళ్యాడపు ఆగయ్య మరణ వార్త నన్ను తీవ్రంగా కలిచివేసింది అని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి మహానేత ఎన్.టి. రామారావుకి ప్రియమైన శిష్యునిగా ఆ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి విశ్వాసపాత్రునిగా పనిచేసిన ఆగయ్య జీవితం తెరిచిన పుస్తకం లాంటిది, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రముఖ టిడిపి నాయకులలో కళ్యాడపు ఆగయ్య ఒకరు, విలువలతో కూడిన రాజకీయాలను చేసిన వారు ఎంతోమందికి ఆదర్శం, అంత గొప్ప నాయకులు దూరమవడం నిజంగా బాధాకరం, కళ్యాడపు ఆగయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలిజేస్తున్నాను అని అన్నారు.

# దుబ్బరాజన్న ఆలయాన్ని దర్శించుకున్న డీఎస్పీ.

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బరాజన్న ఆలయాన్ని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ పూజారి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అభిోషకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటాన్ని అందించి శాలువా కప్పి సన్మానించారు. ఆయన వెంట సారంగాపూర్ ఎస్సై పాకాల గీత, ఆలయ అధికారులు, అర్చకులు ఉన్నారు.

# శ్రీ ఆదివరాహ స్వామి ని దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరాహ స్వామి వారిని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దర్శించుకున్నారు. పూజారులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు కె.నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, నీనావత్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా సమష్టిగా పోరాడుదాం.

## - బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య.

**సూర్య కోనరావుపేట**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పోరాడి విజయం సాధించేలా ముందుకు సాగుదామని కోనరావుపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య అన్నారు. సోమవారం కోనరావుపేట మండల పరిధిలోని సుద్దాల,పల్లి మక్త,నాగారం గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆచరణకు సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిందని ఆరోపించారు.గడిచిన రెండేళ్లలో ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశామలంగా ఉండేదని.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరువు ఏర్పడిందన్నారు. బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీలో ఉణుకు పుట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మంతెన సంతోష్,కేందే గంగాధర్, కదిరే శ్రీనివాస్,పార్టీ మండల ఉపాధ్యక్షుడు మహేష్,మాజీ ప్యాక్స్ వైస్ ఛైర్మన్ కాశావేని మహేష్,గ్రామ శాఖ అధ్యక్షులు జిన్నా అనిల్,రాజయ్య,వంగల శ్రీనివాస్ ,నాయకులు కుంటేల్లి నాగరాజు, కాశావేని మహేష్,మాసంసుమన్, ఉప్పుల ప్రదీప్, అరె మహేందర్,బొజ్జ మల్లేశం, కాదసు అంజయ్య, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని 9 వార్డులో సోమ వారం ఇందిరమ్మ లబ్ధిదారు రామతీర్థం పద్మ గృహ ప్రవేశంకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధి దారులకు శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రా లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వయో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేస్తుంద న్నారు.గ్రామాల్లో ఆనాడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లే ఉన్నాయని, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తున్నానని ప్రజలను మోసం చేసింద న్నారు.వేములవాడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింద న్నారు.వేములవాడ పట్టణంలో సుమారు 490 మంది పై చిలుకు లబ్ధిదారులకు ఇందిరమ్మ



ఇండ్లు మంజూరు చేశామని, వాటి నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో నేడు మొదటి ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేసుకున్నా మని తెలిపారు.స్వంత అన్నదమ్ముల లాగా ప్రభు త్వం ఇంటి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నదన్నారు.రెండో విడతలో వేములవాడ పట్టణంలో అడుగు స్థలం లేని వారికి బస్సు డిపో పక్కన సుమారు 144 మందికి పక్క ఇండ్లు మంజూరు చేశామన్నారు.ఇంకా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం జరిగడం వలన నిర్మాణ రంగా నికి కొత్త ఊపు వచ్చిందన్నారు.అన్ని రంగాల వారికి ఉపాధి లభిస్తుందని, గతంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు చూపిస్తే ఓట్లు అడగం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేని ఊరు మేం చూపిస్తామని చేసిన సవాలు స్వీకరించలేదన్నారు.ప్రజా ప్రభు త్వంలో అన్ని వర్గాల అభ్యున్నతికి పాటు పడు తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పును కెసిఆర్ కేవలం పది సంవత్సరాలలో చేశారని, రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని గుర్తు చేశారు.

## దాతృత్వాన్ని చాటుకున్న నాగార్జున డైరీ యాజమాన్యం

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి స్పోర్ట్స్ యూనిఫాం అందించి హుజురాబాద్ పట్టణానికి చెందిన నాగార్జున డైరీ యాజమాన్యం తన దాతృత్వాన్ని చాటుకుంది. సోమవారం సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే 72 మందికి నాగార్జున డైరీ, గణపతి సీడ్స్ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రభాకర్ రావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా నిరుపేద పిల్లలకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందించినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు రిటైర్డ్ ఎంఈఓ ఏలూరు నర్సిరెడ్డి కలర్ ప్రింటర్, ఎన్టిపిసి రిటైర్డ్ అడిషనల్ జనరల్ మేనేజర్ చిట్టి శ్రీనివాస్ రెడ్డి సౌండ్ బాక్సు, రిటైర్డ్ మైనింగ్ సర్దార్ ఏలూరి తిరుపతి రెడ్డి లు అందజేశారు. ఏలూరి తిరుపరెడ్డి టై, బెల్టులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు చిట్టి లక్ష్మారెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం ఎల్. సత్యనారాయణ, హైస్కూల్ హెచ్ఎం నల్ల మారుతి, నాగార్జున డైరీ అడిషనల్ మేనేజర్ ఏ. సుధాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బతుకమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను అందించిన ఎస్ఐ రాజు

**సూర్య, రామడుగు**



రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చొప్పదండి గ్రామానికి చెందిన తాళ్లపల్లి ప్రశాంత్ వెదిర ఎక్స్ రోడ్ వద్ద తన మొబైల్ ఫోన్ను పోగొట్టుకున్నారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న విషయంపైరామడుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్.ఐ. కె.రాజు CEIR (Central Equipment Identity Register) పోర్టల్ ద్వారా తగిన సాంకేతిక పద్ధతులు ఉప యోగించి ఫోన్లను ట్రేస్ చేశారు. అనంతరం స్వయంగా ఎస్సై రాజు చేతు ల మీదుగా బాధితుడికి సెల్ ఫోనును అందించారు. అనంతరం ఎస్సై కె.రాజు మాట్లాడుతూ"పౌరులు తమ ఫోన్లు పోయినప్పుడు వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని CEIR పోర్టల్ ద్వారా ట్రేసింగ్ సులభమవు తుందని" తెలిపారు.

## జాతీయ కమిషన్ చైర్మన్‌కి పుష్పగుచ్ఛము అందచేసిన సిఅండ్ఎండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాద్‌లో సోమవారం షెడ్యూ ల్డ్ కులాల జాతీయ కమిషన్ చైర్మ న్ కిశోర్ మక్వానా, కమిషన్ సభ్యు లు లవ్ కుశ్ కుమార్, కమిషన్ సెక్రటరీ జి.శ్రీనివాస్‌లను సింగరేణి సంస్థ సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఎస్సీ, ఎస్టీ సమస్యలపై చర్చించారు.

## భారత గడ్డపై వందేళ్ల ప్రస్థానం కమ్యూనిస్టు పార్టీది

### - సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి

**సూర్య, తిమ్మాపూర్**




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఇంద్రనగర్ గ్రామంలో బస్సు జాత ను ఉద్దేశించి చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ సిపిఐ శతజయంతి ఉత్సవా ల సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ నుండి ప్రారంభమైన బస్సుజాత భద్రాచలం వరకు కొనసాగుతుంది డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే వంద సంవత్సరాల ఉత్సవాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా బస్సు జాతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు దానిలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఇంద్రనగర్ స్టేజి వద్ద బస్సు జాతకు తిమ్మాపూర్ మండల సమితి పక్షాన మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో జాతకు ఘన స్వాగతం తెలిపి రాష్ట్ర జాతీయ నాయకులకు పూలమాలతో స్వాగతం తెలిపి అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినారు.ఈ కార్యక్రమంలో జాత నాయ కులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్,డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీని వాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి,మండల కార్యదర్శి బోయిని తిరుపతి, సహాయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ సూరం మల్లేశం ఇంద్రనగర్ గ్రామ శాఖ కార్యదర్శి గంగిపల్లి శంకర్ గన్నేరువరం మండల కార్యదర్శి చొక్కల శ్రీశైలం కాంతాల తిరుపతిరెడ్డి పిట్టల తిరుపతి రాములు భద్రయ్య ఎస్ రాజయ్య రమేష్ వివిధ గ్రామాల కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు కఠిన చర్యలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఘటనను పోలీసులు సోమవారం బయటపరి చారు. గద్దపాక గ్రామానికి చెందిన జక్కుల అశోక్ ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇసుకను రవాణా చేస్తుండ గా మెట్ పల్లి శివారులో పోలీసులు వాహనాన్ని అడ్డుకున్నారు. తనిఖీలో అనుమతి పత్రాలు లేనందున అశోక్ ను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు ఎస్ఐ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మండలంలో ఇటీవల అక్రమ ఇసుక రవాణా పెరుగు తుండటంతో పోలీసులు నిఘా మరింత బలోపేతం చేసినట్లు తెలిపింది. స్థానికంగా ఇలాంటి చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## కోతుల దాడితో గీత కార్మికుడికి గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గీత కార్మికుడు నగు నూరి శ్రీనివాస్‌పై సోమవారం కోతులు దాడి చేశాయి. కల్లు గీసేందుకు ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా కోతులు దాడి చేశాయి. దీంతో ఆయన గాయపడ్డారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వానం

**సూర్య-సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ హనుమాన్ దేవాలయ ప్రాం తంలో అయ్యప్ప స్వామి భక్తులందరి సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 24 నుండి 26 వరకు అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం సం దర్భంగా ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆవిష్కరించారు. అనం తరం ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ రమణ రావు ను ఘనంగా సత్కరించారు. ఈ నెల 24 న మహాగణపతి పూజ, పుణ్యాహవాచన, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ఠ, గణపతి హోమం, 25 న గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామి దేవతాహవనములు, సామూహిక కుంకుమార్చన, మంత్ర పుష్పం, 26 న యంత్ర ప్రతిష్ఠ, మూర్తి స్థాపన, ధ్వజ, శిఖర ప్రాణ ప్రతిష్ఠ, మహా పడి పూజ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరా రు. ఈ కార్యక్రమంలో గురు స్వామి మిట్టపల్లి మురళి, బండ గోపాల్, తుమ్మ రాములు, వేగోళం అబ్బయ్య గౌడ్, కందుకూరి ప్రకాష్ రావు, జైపా ల్ రెడ్డి, సామల హరికృష్ణ, గుండా మురళి, గాదాసు రవి, కల్ల సంపత్, వేగోళం శంకర్‌తో పాటు అయ్యప్ప స్వామి భక్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ సాధన సదస్సును విజయవంతం చేయాలి

### - మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య

**సూర్య, జమ్మికుంట**

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఈనెల 19న ఇందిరానగర్‌లోని దినేష్ కన్వెన్షన్‌లో జరిగే రిజర్వేషన్ల సాధన సద స్సును విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక ప్రతినిధులు అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు జమ్మికుంట విస్డమ్ కళాశాలలో జరిగిన సమావేశంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ దశాబ్దాలుగా బీసీ కులాల ప్రజలు అన్ని రకా లుగా అణిచివేయబడి రాజకీయ ఆర్థిక సామాజికంగా వెనుకబాటుతనానికి గురి అవుతున్నారని అన్నారు బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం వారికి దేశం లోని రాజకీయ విద్య ఉపాధి సహజ వనరుల పంపిణీలో వాటా రావడం లేదన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు అమలులో ముందుకు వెళుతున్నందున మిగతా రాజకీయ పక్షాలు ప్రజాసంఘాలు ప్రజాస్వామ్యవాదులు ఐకమత్యంగా రిజర్వేషన్లు సాధించవలసిన అవసరం ఉందని అన్నారు రిజర్వేషన్ అమలుకు న్యాయపరంగా ఇబ్బందులు లేని విధంగా చట్టాలు రూపొందించాలని ఈ మేరకు రిజర్వేషన్ల సాధనకై ఈనెల 19 జరిగిన సదస్సుకు పార్టీలకతీతంగా బీసీ నాయకులు అంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు గోడపత్రికలను ఆవిష్కరించారు కార్యక్రమంలో డాక్టర్ తిరుపతయ్య కే డి సీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ మాజీ సర్పంచులు పొనగంటి మల్లయ్య ఎర్రం రాజు సురేందర్ రాజు సొసైటీ చైర్మన్ పొన్నగంటి సంపత్ పొన్నగంటి రాము ఎబిసి శ్రీనివాస్ గుంటి సామ్రాజ్యం రెహమాన్ ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు PRBM విద్యార్థి

**సూర్య, కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో నిర్వ హించిన జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో PRBM జూనియర్ కాలేజ్ కు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థి జి. ధనుష్ అసా ధారణ ప్రతిభను ప్రద ర్శించి మొదటి బహుమతి సాధించాడు. అత్యుత్తమ శైలి, చురుకుదనం మరియు క్రీడాస్ఫూర్తితో అంద రీ ఆకట్టుకున్న ధనుష్, ఈ విజయంతో జిల్లా చాంపియన్‌షిప్‌ను తన ఖాతాలో వేసుకొని, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అర్హతను సంపాదించా డు. కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ధనుష్ సాధించిన ఈ విజయం విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభకు నిదర్శ నమని, చదువుతో పాటు క్రీడల్లో కూడా సమానంగా రాణించాలని ప్రోత్స హించారు. విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి కల్పించడమే PRBM జూని యర్ కాలేజ్ లక్ష్యమని, ఈ తరహా విజయాలు సంస్థ ప్రతిష్టను మరింత పెంచుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ధనుష్‌కు ప్రత్యేక సన్మానం చేసి, అతని తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్తు లో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలను సాధించాలని కళాశాల సిబ్బంది, విద్యార్థులు ధనుష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.


# కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సింగరేణి

**-విజిలెన్స్ అనే శాఖ పేరుకే ఉండకుండా పని చేయాలి - సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్తాం**

**- మాజీ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3, అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల ప్రాణాలతో సింగరేణి యాజమాన్యం చెలగాటం ఆడుతున్నదని మాజీ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు, మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు మోలుమూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆరోపించారు. కోల్ కారిడార్ రోడ్డు, పన్నూరు సెంటర్ నుండి అడ్రియాల వరకు రోడ్డు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. సింగరేణి ఉన్నత అధికారులకు, విజిలెన్స్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. అడ్రియాల గని దేశంలోనే అతిపెద్ద లాంగ్ వాల్ మైన్ ఇక్కడ దాదాపు 3000 ల మంది కార్మికులు పని చేస్తున్నారని, వారికి మైన్ కి వెళ్ళడానికి సా‌రైనా రోడ్ లేకపోవడం వల్ల చాల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సింగరేణి కంపెనీలో విజిలెన్స్ విభాగం ప్రజల కోసం, కార్మికుల కోసం పనిచేయాల్సిన కీలక శాఖ అని, కానీ ఆర్జీ-3 ఏరియాలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి చర్యలను చూస్తుంటే



విజిలెన్స్ శాఖ పూర్తిగా నిర్వీర్యం అయినట్టే కనిపిస్తోందన్నారు. అధికారులు ఉన్నా పని చేయాలన్న బాధ్యత లేకుండా, పర్యవేక్షణ లేకుండా, నియంత్రణ లేకుండా అక్రమాలకు సహకరిస్తున్నట్లుగా ప్రజలలో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ఆర్జీ-3 ఏరియాలో కాంట్రాక్ట్ పనులు, యంత్రాల వినియోగం, బొగ్గు రవాణా, కార్మికుల సమస్యలు ఇలాంటి ప్రతి విషయంలో అవ్యవస్థ రోజురోజుకూ పెరుగుతోందని, కార్మికులు చెబుతున్న ఫిర్యాదులు పట్టించుకునే అధికారులు లేరన్నారు. విజిలెన్స్ కు ఫిర్యాదులు పంపినా చర్యలు కనిపించడం లేదన్నారు. అక్ర మాలకు అడ్డా అయిన కొంతమంది అధికారు లపై ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ దేశానికి వేల కోట్ల ఆదాయం ఇచ్చే ప్రముఖ ప్రజా రంగ సంస్థ. ఇలాంటి సంస్థలో అవినీతి పెరిగితే కార్మి కుల భద్రత, పర్యావరణం, ఉత్పత్తి అన్నీ ప్రమాదంలో పడతా యని, విజిలెన్స్ అనే శాఖ పేరుకే ఉండకుండా, నిజంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే ప్రజా డబ్బు దోపిడీ అవుతున్న ఈ పరిస్థితిని ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటారన్నారు. యూనియన్ నాయకులు కూడా నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం గమనార్హం అని అన్నారు. ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించకపోతే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## యాదవ సంఘ కార్యవర్గ ఎన్నిక


**సూర్య పెగడపల్లి**



భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమరు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కార్యవర్గ ఎన్నిక సోమవారం నిర్వహించారు. మండలం కమిటీ గౌరవ అధ్యక్షుడు పలుమార్ విజయ్ యాదవ్, అధ్యక్షులుగా గంగుల కొమురెల్లి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బల్కం కుమారస్వామి,ఉపాధ్యక్షులుగా నెత్తట్ల రాజేశం, మారంకొమురయ్య, కనకయ్య, తొట్ల వీరేశం కార్యదర్శిగా దండవేణి మల్లేష్, వీర న వేణి గంగాధర్, అధికార ప్రతినిధిగా పాశం తిరుపతి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బినవేని ముఖేష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ జిల్లా యూత్ అధ్యక్షులు రేపటి శేఖర్ ప్రధాన కార్యదర్శి కుంభ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ డిస్ట్రిక్ట్ ఎస్.జి.ఎఫ్ స్విమ్మింగ్ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ రాణీ రుద్రమ దేవి స్టేడియంలో మంగళవారం కరీంనగర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల నుంచి అండర్-14 బాలురు, బాలికల జట్లు పాల్గొంటాయి. పోటీలతో పాటు సెలక్షన్ నిర్వహిస్తారు. 19వ తేదీ వరకు పోటీలు జరుగుతాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిలుగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీ, తెలంగాణ రాష్ట్ర కనీస వేజ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, టిపిసిసి జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీనుబాబు, డీసీపీ కరుణాకర్, ఎసిపి మడత రమేష్, ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు, రెస్క్యూ జిఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్విమ్మింగ్ కోచ్ ట్రైసన్ శ్రీనివాస్ హాజరవుతారు.

## సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




కార్మిక సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని సిఐటియూ జిల్లా కార్యదర్శీ ఎరవెళ్ళి ముత్యంరావు మండిపడ్డారు. ఈమేరకు పెద్దపల్లిలో ప్రెస్ క్లబ్బులో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ఇందులో 18తీర్మాణాలను ఆమోదించుకున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు కార్మికులకు వేతనాల పెంపు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంటు, హమాలీ, అంగన్వాడి, ఆశా వర్కర్ల, రైస్ మిల్లు, పనిగంటల తగ్గింపు తదితర సమస్యలు పరిష్కరించడానికి హామీ ఇచ్చిందని, కానీ రెండేళ్ళయినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కొత్తకొత్త సమస్యలను తెరమీదకు తెస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బిజెపి కార్మిక వ్యతిరేక పార్టీలని, మతోన్మాధ రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతా మని ముత్యంరావు విమర్శించారు. జిల్లాలో రెండులక్షల మంది కార్మికులు పనిచేస్తూన్నా ఇక్కడ డిప్యూటీ లేబర్ కమీషనరు కార్యాలయం లేకపోవడం ఇబ్బందిగా ఉందన్నారు. రామగుండంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. మహాసభల సందర్భంగా సిఐటియూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల కుమారస్వామి, కార్యదర్శిగా ఎరవెళ్ళి ముతంరావు, కోశాధికారిగా రామాచారి, ఉపాధ్యక్షులుగా బిక్షపతి, శ్రీనివాస్, కొమురయ్య, వనజారాణి, సహాయ కార్యదర్శిగా జ్యోతి, సీపెల్లి రవీందర్, ఖాజా, ప్రవీణ్, అంజయ్య, అరవింద్ తదితరులు నియిమితులయ్యారు.

## ఘనంగా ప్రజా కవి అందె శ్రీ సంస్మరణ సభ

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో ప్రజా సంఘాలు, బిసి నాయకుడు బొంగోని అభిలాష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా కవి అందె శ్రీ సంస్మరణ సభ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, గాయకుడు పృథ్వీరాజ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అందెశ్రీ, గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సభలో యాదగిరి మాట్లాడుతూ గొర్రెల కాపరులుగా ప్రారంభమైన అందెశ్రీ, గద్దర్ నేడు ప్రపంచ మేధావుల గుర్తింపు పొందారని పేర్కొన్నారు. యువత అన్యాయాలపై ప్రశ్నించే స్వరాలుగా ముందుకు రావాలన్నారు. పరిశ్రమల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న దోపిడీ, గ్రానైట్, ఇసుక అక్రమణపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గాయకుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ అందెశ్రీ కవిత్వం, గద్దర్ పాటలు తెలంగాణ ప్రజల పోరాటాలకు మార్గదర్శకమ య్యాయని చెప్పారు. చదువు లేకపోయినా సహజ ప్రతిభతో రాష్ట్ర గేయ రచయితగా ఎదిగిన అందెశ్రీ యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. మండలంలో నిర్వహించిన అందెశ్రీ సంస్మరణ సభ రాష్ట్రంలోనే మొదటిదని, యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళితే తాము అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణిలో సమస్యల పరిష్కారం కోసం వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి లో దరఖాస్తులు చేసుకోగా అదనపు కలెక్టర్ ఆ దరఖాస్తులను పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**సూర్య పెగడపల్లి**



చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు పెగడపల్లి మండల కేంద్రంలో హిందూ ధర్మ రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ చేశారు. ప్రాథమిక సహకార సంఘం కార్యాలయ సమీపంలో ఈ విగ్రహం ఏర్పాటు గాను కమిటీ సభ్యులు శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి, నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సాయికృష్ణ, సభ్యులు కార్తీక్, సుధాకర్, రాజశేఖర్, కొమురెల్లి, శ్రీనివాస్, గంగసాగర్, మల్లేశం, సుధాకర్, మహిపాల్, అరవింద్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

**సూర్య,రాయికల్**



మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో విద్యార్థుల భోజన హాల్ కు తలుపులు లేవని తెలుసుకొని రెండు ఇనుప తలుపులు చేయించి ఆదర్శంగా నిలిచారు. వీరిని ప్రధానోపాధ్యాయులు వెంకటరమణి అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తీగల విష్ణు,వెంకట కృష్ణ,విజయ్, వెంకటేష్,బాబాఖాన్,పాఠశాల మాజీ యాజమాన్య కమిటీ చైర్మెన్ జక్కుల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య,వేణు,సంజయ్, శంకరయ్య,రాజగోపాల్,సురేష్,హుస్సేన్,వంశీ, కమారుద్దీన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వ విప్ ఆది పరామర్శ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దులూరు, గంభీర్ పూర్ గ్రామాలలో సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మృతుల కుటుంబాలను పరమార్శించారు. దులూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముదాం సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూస చిన్న గంగారెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి ,అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు,అజీమ్, తొట్ల అంజయ్య, వేగ్యారపు శ్రీహరి, గోపిడీ ధనంజయ రెడ్డి, జవ్వాజి రవి, జవ్వాజి చౌదరి, అంబటి రాధ కృష్ణ, వాకిటి రాజ రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి, ఆకుల శంకర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఐ విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**సూర్య-గోదావరిఖని:**

హైకోర్ట్ అడ్వకేట్స్ నాగమణి, వామన్ రావు దంపతుల జంట హత్య కేసు విచారణలో భాగంగా సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, అతని సతీమణి శైలజ ను రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో సీబీఐ అధికారులు విచారించారు. అయితే న్యాయవాద దంపతుల హత్య కేసులో నిన్న మొన్నటి వరకు పుట్ట మధుకర్ పేరును మాత్రమే ప్రస్తావించిన సిబిఐ అధికారులు ఇప్పుడు తాజాగా అతని భార్య శైలజ పేరును కూడా చేర్చి విచారణ చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. విచారణ అనంతరం పుట్ట మధుకర్ మీడియాతో మాట్లాడుతూ తాను కేవలం ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకున్ని అనే అక్కస్సు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాజకీయంగా



సమాధి చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక మధ్య తరగతి వ్యక్తి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగితే ఎన్ని కష్టాలు వస్తాయో అన్ని కష్టాలను బహుశా దేశంలోనే ఎవరు అనుభవించని కష్టాలను తాను అనుభవిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. మంథని మధుకర్ కేసు హైకోర్టు నుంచి ఎందుకు బయటకు వస్తలేదని ఆయన ప్రశ్నించారు. అదే వామనరావు కేసు హైకోర్టు నుండి సుప్రీంకోర్టు అక్కడి నుండి సీబీఐకి వెళ్లిందని, కానీ మంథని మధుకర్ కేసు మాత్రం హైకోర్టులోనే ఉందన్నారు. మంథని మధుకర్ తల్లి చెప్పిన పేర్లు కాంగ్రెస్ నాయకులవే అని తెలిపారు. శ్రీధర్ ప్రోద్బలంతోనే వామనరావు తండ్రి హత్య జరిగిన తర్వాత మొదట ఒక మాట తర్వాత ఒక మాట మాట్లాడాడని అన్నారు. కన్న కొడుకు తప్పు చేస్తే తండ్రిని శిక్షించడం లేదని, కానీ అల్లుడు తప్పు చేస్తే మామకి శిక్ష ఎక్కడా లేదని వాపోయారు. చట్టాలు, ప్రభుత్వ వ్యవస్థలపై తనకు పూర్తిస్థాయిలో నమ్మకం, గౌరవం ఉందని అన్నారు. గతంలో తనను పోలీసులు అడిగిన ప్రశ్నలే సిబిఐ అధికారులు అడిగారని వారికి కూడా పోలీసులకు చెప్పిన సమాధానమే చెప్పడం జరిగిందని మధుకర్ తెలిపారు.

# యస్ .ఆర్. ఆర్ కళాశాలలో పి జి అడ్మిషన్ లకు స్పాట్ ప్రవేశాలు

**సూర్య కొత్తపల్లి కరీంనగర్ రూరల్**



యస్ ఆర్ ఆర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్స్ లలో అడ్మిషన్ ల కొరకు స్పాట్ ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఎం ఎ ఆంగ్లం,ఎకనామిక్స్ ఎం కామ్,ఎం యస్సి బోటనీ,జువాలజీ,కంప్యూటర్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్,కెమిస్ట్రీ,మైక్రోబయోలాజీ సబ్జెక్ట్స్ లలో ఖాళీలు ఉన్నాయని తెలిపా రు.ప్రవేశాలు పొందాలనుకునే వారు దరఖాస్తులను కళాశాల కార్యాలయ ములో ఈ నెల 18 వ తేదీ రోజు సాయంత్రము 5 గంటల లోపు సమర్పి ంచాలని వారు తెలిపారు. అభ్యర్థులు ఒక సెట్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక సెట్ జిరాక్స్ సర్టిఫికెట్స్ సమర్పించాలని తెలిపారు. సి పి గెట్ -2025 నియమ నిబంధనల ప్రకారము స్పాట్ లో ప్రవేశాలలో సీట్లు కేటాయిస్తామని వారు తెలిపారు.

# ప్రజాపక్షం జర్నలిస్ట్ బి రాజమౌళిని పరామర్శించిన చాడ

**సూర్య -చిగురుమామిడి**



మండలంలో ప్రజాపక్షం దినపత్రిక లో పనిచేస్తూ గత వారం రోజుల క్రిందట వార్త సేకరణతో పాటు క్యాలెండర్ బకాయిల కోసం మండలంలో పర్యటించి ఇంటికి తిరిగి వస్తున్న నేపథ్యంలో చిగురుమామిడి లో అతి వేగంగా వచ్చిన కుక్క బైక్ ను ఢీకొట్టగా క్రింద పడటంతో కాలికి గాయ మైంది , సిపిఐ బస్సు జాత కార్యక్రమములో చిగురుమామిడి మండల కేంద్రంలో సమావేశం అనంతరం,ఈ విషయాన్ని తెలుసుకున్న సిపిఐ ఇందుర్తి మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి బొంలమల్ల రాజమౌళిని పరామర్శించారు ప్రమాద విషయాలను అడిగి తెలుసుకున్నారు ఈ పరా మర్శ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అలవేణి శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పొన గంటి కేదార్, సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు బోయిని అశోక్, సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మావురపు రాజు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్ర కోల రాజయ్య, సిపిఐ గాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ కార్యదర్శి ఎల్లయ్య, గందె కొమురయ్య సిపిఐ కార్యకర్తలు తదితరులున్నారు.

# కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో

**సూర్య -చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో కెప్టెన్ లక్ష్మీకాంత రావు జన్మదిన వేడు కలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ కెప్టెన్ లక్ష్మీకాంతరావు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాల తో ఉండాలని ప్రజాక్షేత్రంలో ప్రజల సేవ చేయాలని కొన్ని యాడడం జరిగి ంది. కేక్ కట్ చేసి పంచి పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజ య్య మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కృష్ణమాచారి మండల ప్రచార కార్యదర్శి బెజ్జం రాంబాబు, మండల నాయకులు ముక్కెర సదానందం రైతు నాయ కులు నాగలి రాజిరెడ్డి రామంచ పార్టీ అధ్యక్షులు గిట్ల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర విభాగంలో

**-డాక్టర్ పడాల తిరుపతి రచించిన పుస్తకావిష్కరణ**

**-బి .ఎస్.సి. ఫస్ట్ సెమిస్టర్ బోటనీ పుస్తకం విడుదల కార్యక్రమం**


**సూర్య కొత్తపల్లి ,కరీంనగర్ రూరల్**




కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), బోటనీ విభాగం ఆధ్వర్యంలో మైక్రో బియల్ డైవర్సిటీ, ఎర్లీ ల్యాండ్ ప్లాంట్స్ అనే శీర్షికతోని బి.ఎస్.సి. ఫస్ట్ సెమిస్టర్‌కు సంబంధించిన బోటనీ పుస్తకాన్ని ఘనంగా విడుదల చేశారు. ఈ పుస్తకానికి సంపాదకులు శాస్త్రీ తదూరి, రచయిత డా. పడాల తిరుపతి కాగా, దీన్ని డివిఎల్ పబ్లికేషన్, మీరట్ (ఉత్తరప్రదేశ్) నుండి ప్రచురించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. మాధురి మరియు ప్రచురణాధికారి శ్రీ అశోక్ కుమార్ హాజరై పుస్తకా న్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని బోటనీ విభాగాధిపతి డా. తిరుకొవెల శ్రీనివాస్ సారథ్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డా. రాధాకృష్ణ, డా. పడాల తిరుపతి, ఎం.డి. తాహెర్ హుస్సైన్, శ్రీమతి కళాజ్యోతి, డా. బూరాం తిరుపతి, శ్రీ తజుద్దీన్, శ్రీమతి స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు పుస్తక రచయిత మరియు సంపాదకులను అభినందిస్తూ విద్యార్థుల ప్రయోజనార్థం ఇలాంటి విశిష్ట గ్రంథాలు మరిన్ని వెలువడాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**సూర్య మెట్‌పల్లి**



మండలంలోని మేడిపల్లి గ్రామంలో శ్రీ వాసవి మాత చైతన్య నగర్ ఆర్యవైశ్య వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రామసాహిత వెంకట సత్యనారాయణ దేవాలయంలో 25 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనం తరం ఉసిరి చెట్టు కింద కార్తీకమాస వనభోజనాలు ఘనంగా నిర్వహించి వచ్చిన అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించి సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం ఎంతో గొప్ప విషయమని ఇలా మన సాంస్కృతిని పెంపొందిస్తూ ముందు ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు కోట సుమన్, చాడ చందు, గంప శ్రీనివాస్, కటకం శంకర్, వెలుగందుల లక్ష్మీ నర్సయ్య, ఎల్మి రవి, దొంతుల లక్ష్మీనారాయణ, పడిగేల శివ, చాడ సురేష్, కోట కిరణ్, పడిగేల శ్రీను, దొంతుల సంతోష్, పుల్లూరి మధుమిత, పుల్లూరి నవీన్, చైతన్య నగర్ ఆర్యవైశ్య సంఘం బండారి శివ కుమార్, చీలమ ంతుల శివ, లక్ష్మీపతి, చిట్టి మిల్లి శ్రీనివాస్, బండారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్‌లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో కల్లుగీత కార్మికులకు చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాం డ్ చేశారు. నీరా-తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువత, మహిళల కు ఉపాధి కల్పించేందుకు జిల్లా కేంద్రాల్లో నీరా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. పెన్షన్‌ను 2,000 నుంచి 4,000కు పెంచడం, ఎక్స్‌గ్రేషియాను 10 లక్షలకు పెంచడం, బెల్ట్ షాపులను రద్దు చేసి కల్లు అమ్మకాల ప్రోత్సాహం, పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా విడుదల చేయడం వంటి హామీలను ప్రభుత్వం అమలు చేయకపోవడం ఆవేదనకర మన్నారు. గీత కార్మికుల సురక్షిత వృత్తి కోసం సేఫ్టీ కిట్లు, 5,000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28-30 తేదీల్లో సూర్యాపేటలో జరిగే రాష్ట్ర మహాసభలకు కార్మికులు భారీగా హాజరుకావాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో తిరుపతి, నవీన్ కుమార్, ఎల్లా గౌడ్, చంద్రం గౌడ్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విధాలుగా వేములవాడ ప్రాంత అభివృద్ధి

**- కాంగ్రెస్ నేతలు సాగరం వెంకటస్వామి, కనికరపు రాకేష్**

**సూర్య వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని 8 వార్డులో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలిం చారు. ఈ సందర్భంగాబ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లు మాట్లాడుతూ సుమారు రూపాయలు 13 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పనులకు తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. వేములవాడను వెన్నెల వాడగా తీర్చిదిద్దడం జరుగుతుందని, వేములవాడలో అన్ని వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు ప్రభుత్వ విప్ నిధులు వెచ్చించ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య, నాయకులు తోట రాజు, వనపర్తి శంకర్, ఫిరోజ్, రాజు తదితరులు ఉన్నారు.

# బ్లాక్ స్పాట్‌లను సందర్శించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

## - రహదారి ప్రమాదాల నివారణకు అధికారులకు దిశా నిర్దేశం

**సూర్య-గోదావరిఖని**



రోడ్లపై ప్రమాదకరమైన ప్రదేశాలను సూచించే బ్లాక్ స్పాట్ లను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించి రహదారి ప్రమాదాలకు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఏర్పాటుచేసిన 'అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం ద్వారా రహదారి ప్రమాదాలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజీవ్ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాల వలన ప్రజల ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణకు అరైవ్.. అలైవ్... కార్యక్రమంలో భాగంగా సీపీ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్.శ్రీనివాస్, హెచ్.ఆర్.కె సంస్థ అధికారులతో కలిసి గోదావరిఖని బి-గెస్ట్ హౌస్ మూల మలుపు వద్ద, ఇందారం క్రాస్ రోడ్ వద్ద బ్లాక్ స్పాట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మూలమలుపు వద్ద ఏర్పాటు చేస్తున్నా ఐలాండ్ల ఏర్పాటు డిజైన్, గతంలో ప్రమాదాలు జరగడానికి గల కారణాలు, ప్రమాదాల నివారణ చర్యలు, రేడియం బ్లింకర్స్, స్టడ్స్, సిసి కెమెరాల ఏర్పాటు ప్రమాద స్థలాల గుర్తింపు, తదితర అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి ప్రమాదాలపై క్షేత్ర స్థాయిలో బ్లాక్ స్పాట్‌లను సందర్శించి, కారణాలపై సమీక్షా జరిపి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. 'అరైవ్-అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి, ప్రమాదరహిత రామగుండం కమీషనరేట్‌గా నిర్మించేందుకు కమిషనరేట్ పోలీసులు కట్టుబడి ఉన్నారని సీపీ స్పష్టం చేశారు.అరైవ్-అలైవ్ ద్వారా విద్యార్థుల్లో, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు.

## బిఆర్ఎస్ యువ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నేత రాపర్తి అఖిల్ తండ్రి పోతిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ కారోబార్ రాపర్తి శ్రీనివాస్ గత 15 రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందాడు. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకొన్న స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, డిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షుడు పింగళి రమేష్, హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపిపిలు రేణుక తిరుపతి రెడ్డి, రాణి సురేందర్ రెడ్డిలతో పాటు తదితరులు మృతుని కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నేతలు తాళ్ళపల్లి శ్రీనివాస్, తిప్పని ప్రశాంత్, గజ్జెల శ్రీకాంత్, ఒల్లాల శ్రీకాంత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బిసిల హక్కులు బిసిలకు దక్కాలి,బిసి రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే అనే నినాదాలతో బిసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ వీణవంక మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, స్థానిక సంస్థల చట్టసభల్లో తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు, కోర్టులు అడ్డు రాని విధంగా రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించాలని అన్నారు. ఈ డిమాండ్లతో 19వ తారీకు బుధవారం దినేష్ కన్వెన్షన్ హాల్‌లో ప్రత్యేకమైన సదస్సు నిర్వహిస్తున్నారని, దానిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటి సామ్రాజ్యం, గెల్లు కొమురయ్య, భానుచందర్, హరీష్ వర్మ, మహేందర్ కుమార్, రాజయ్య, ఐలయ్య, ముజ్జు, కిరణ్, నరేష్, రాధ కృష్ణ, రాయమల్లు, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ, పన్నూరు, నాగేపల్లి, తదితర ప్రాంతాలకు చెందిన అయ్యప్ప భక్తులు మాల ధారణ వేసుకున్నారు. మంథని అయ్యప్ప దేవాలయంలో గురుస్వామి భద్రయ్య స్వామి ఆధ్వర్యంలో మాలధారణ వేసుకున్నారు. 41 రోజులు పూజలలో పాల్గొంటారు. మాజీ గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి లచ్చు(రాజు), సిటీ కేబుల్ రవీందర్ బండి సారయ్య, కుంట శ్యామ్, కుంట కుమార స్వామి, గోలి అనిల్, ఎల్లె శ్రీనివాస్, పొన్నం సదానందం, ఎల్లె సతీష్, గుడెల్లి రాజేశం, తదితరులు అయ్యప్ప మాలధారణ వేసుకున్నారు.

## కోర్కల్ లక్ష్మి నరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలోని శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి ఆలయం వద్ద మంగళవారం వేద పండితులచే మహా సుదర్శనయాగం, కళ్యాణంలో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం కోసం అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ కమిటి కర్ర హరీష్ రెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు సుదర్శన యాగం, మధ్యాహ్నం 12 గంటల నుండి 1.30 నిమిషాల వరకు విశేష అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 3 గంటల నుండి 6 గంటల వరకు శ్రీ లక్ష్మి నృసింహస్వామి కళ్యాణము, సాయంత్రం 6 గంటల వరకు కార్తీక దీపోత్సవము, హెూమము నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఆలయ అర్చకులు తిరుణనగరి వేణుగోపాల్ స్వామి, వైస్ చైర్మన్ సంఘ సమ్మయ్య, కమిటి సభ్యులు మేకల కొండాల్ రెడ్డి, కర్ర శ్రీధర్ రెడ్డి, పాకాల వీరారెడ్డి, మర్రి కుమార్, రాసపెల్లి కుమార్, ఆరే బసవయ్య, మహిళాలు ఉన్నారు.

## పోస్టర్లు, పుస్తకాల ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**



అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వీణవంక మండలం చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంతి ఫౌండేషన్ హైదరాబాద్ కందుకూరి రాము పంపిన మహనీయుల మాటలు, సూక్తులకు సంబంధించిన పోస్టర్లు, పుస్తకాలను సోమవారం చల్లూరు ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి చేతుల మీదుగా విడుదల చేశారు. పుస్తక పఠనం, గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు, కవి గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి, యువ రచయిత ముద్దసాని శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు, గాయకుడు దరిపెల్లి మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాడికల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- ద్విచక్ర వాహనంపై ఉన్న వృద్ధుడు మృతి**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 73 ఏళ్ల వృద్ధుడు దుర్మరణం పాలయ్యాడు. గ్రామానికి చెందిన గడ్డి గట్టయ్య (73) పిబి 35 ఆర్ 2435 నంబరు ద్విచక్ర వాహనం పై కేశవపట్నం నుండి ఇంటికి తిరిగి వస్తుండగా, తాడికల్ వద్ద రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగింది. ఏపి 15 టిసి 7536 నంబర్ గల ఆటో అతివేగంగా వెనుక నుంచి ఢీకొట్టడంతో గట్టయ్య చెట్టుకు బలంగా తగిలి, పక్కన ఉన్న ట్రాక్టర్ కల్టివేటర్‌పై పడిపోయాడు. తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమార్తె కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సి వసతి గృహ విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు ఎస్సీ బాలుర వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారి సంపత్ కుమార్ వసతి గృహ విద్యార్థులకు సోమవారం బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఇప్పటికే వసతి గృహ విద్యార్థులకు 2025-26 సం.నుకి గాను నోటు బుక్స్, 4 జతల స్కూల్ యూనిఫామ్, స్పోర్ట్స్ స్కూల్ షూస్, స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయటం జరిగింది అని తెలిపారు.

## కాలనీలో రోడ్లు, డ్రైనేజి నిర్మించాలని కమిషనర్‌కి వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ పట్టణంలోని 2వ వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ మనోహర్,మేనేజర్ వెంకటేశ్ కి కాలని వాసులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో సరైన రోడ్లు వ్యవస్థ,డ్రైనేజీ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పలుమార్లు పాలకులకు అదికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ,నేటికీ తమ కాలనీలో రోడ్లు,డ్రైనేజీ నిర్మించలేదని వాపోయారు.వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని,గతం లో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోలేదని, మరోసారి మా వినతిని,మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు కాలనీ వాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాకేష్ నాయక్, మహిళలు, యూత్ నాయకులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య సారంగాపూర్**




ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ వద్ద సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడిని ఖండిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమానికి జగిత్యాల జిల్లా నుండి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగారం, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సతీష్ లు తోపాటు పలువురు నాయకులు ఢిల్లీ వెళ్లారు.దేశ రాజ ధాని ఢిల్లీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై అకార ణంగా దాడి చేసిన ఘటనలో పోలీసులు ఇప్పటివరకు కేసు నమోదు చేయ కపోవడం శోచనీయమన్నారు. ఢిల్లీ తరలిన వారిలో జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ చెట్పల్లి లక్ష్మణ్,జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి కిషన్,నాయకులు చెన్న కుమార స్వామి తదితరులు ఉన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఒరిసన్ అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో "ఒరిసన్" (విషయాల అవగాహన కార్యక్రమం)ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి విద్యార్థులకు చిన్న వయసులోనే వివిధ అంశాలపై సమగ్ర అవగాహన, నైపుణ్యాలు పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆలయాల ప్రాముఖ్యత, న్యూట్రిషన్, సాంస్కృతిక సంప్రదాయాలు, హెల్తీ-జంక్ ఫుడ్ ప్రభావాలు, మొబైల్ అవేర్నెస్ వంటి అంశాలపై విద్యార్థులకు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లల ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆందోళనలో... ఆవేదనలో టెట్ అభ్యర్థులు.

## - దూరంగా పరీక్ష కేంద్రాలు..- టెట్ పరీక్షలు నూతన స్వంత జిల్లాల్లోనే నిర్వహించాలని వినతి

**సూర్య,రాయికల్**

ఉపాధ్యాయ అర్హత సాధించాలనే తాపత్రయం.. కష్ట పడి చదివామన్న సంతోషం టెట్ అభ్యర్థుల్లో గందరగోళాన్ని రేకెత్తిస్తున్నాయి' 'టెట్ పరీక్ష కేంద్రాలు".మారుమూల పల్లెల్లో ఉన్నత విద్యను చదివి, ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలన్న ఆశలు టెట్ పరీక్ష కేంద్రాల రూపంలో అభ్యర్థులకు ఆడి ఆశలు చేస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం పరీక్షా కేంద్రాలను ఎక్కడో దూరాన కేటాయించ చడంతో టెట్ అభ్యర్థులు ముఖ్యంగా మహిళలు పరీక్ష రాయాలనే కోరిక వారికి అందని ద్రాక్షగా మారుతున్నది.గతంలో టెట్ కేంద్రాల వద్ద టెట్ రాసే అభ్యర్థులైన గర్భిణీ మహిళలు, చిన్నపిల్లల తల్లులు పడ్డ అగచాట్లు వర్ణనాతీతం..పరీక్షా కేంద్రాలకు చేరాలన్న,పరీక్షలు రాసేదాక పిల్లలు ఆగాలన్న మహిళ అభ్యర్థుల అవస్థలు అరణ్య రోధన.ఎక్కువ కేంద్రాలు నూతన జిల్లాలోనే ఏర్పాటు చేయాలి.. ఈ సారీ ప్రభుత్వ ఉపాధ్యాయులు సైతం టెట్ పాస్ అవ్వాలనే నిబంధన ఉండడంతో ఈసారి పరీక్షలు రాసే అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున నూతన జిల్లాలోనే, అభ్యర్థుల స్వంత జిల్లాలో ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేసి,మహిళ అభ్యర్థులకు అందరికీ వసతులు కల్పించాలని టెట్ అభ్యర్థులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ ఇచ్చి రెండు రోజులు గడుస్తున్న తరుణంలో ప్రభుత్వం వెంటనే పరీక్ష కేంద్రాల ఏర్పాటు పై దృష్టి సారించి ఎక్కువ కేంద్రాలు సొంత జిల్లాలోని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థులు కోరుతున్నారు.టెట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల యొక్క సొంత జిల్లాలోనే పరీక్షలను నిర్వహించాలని టెట్ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.టెట్ పరీక్ష రాసే అభ్యర్థులకు పరీక్ష కేంద్రాలు ఎక్కడో దూరం కేటాయించడం తో దూర భారం తో పాటు,సమయం సరిపోవడం లేదని,అంతే కాకుండా చాలా మంది దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పరీక్ష కేంద్రాలు దూరం కావడంతో పరీక్షలకు గైర్హాజరు కావడం జరుగుతుందని వాపోతున్నారు.టెట్ పరీక్ష విధానం ఆన్లైన్ ప్రక్రియ అయినందున గుర్తింపు పొందిన కంప్యూటర్ విధానం కళాశాలల్లో, ఆన్లైన్ సెంటర్లు ఎంపిక చేసి పరీక్షలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ను టెట్ అభ్యర్థులు కోరుతున్నారు. జగిత్యాల జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు హైదరాబాద్,వరంగల్ ఖమ్మం, నిజామాబాద్, సికింద్రాబాద్, వంటి నగరాల్లో పరీక్ష కేంద్రాలు కేటాయించడం, అక్కడ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇక్కడి జిల్లాలో పరీక్ష కేంద్రాలు కేటాయించడం తో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి టెట్ అభ్యర్థులకు దరఖాస్తు చేసుకున్న సొంత జిల్లాలోని పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**జిల్లా ప్రాధాన్యత' విధానాన్ని అమలు చేయాలి..**

**- వెల్పుల స్వామి యాదవ్,(రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు,ఆర్.యు.పి.పి-టిజి)**



టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షలకు హాజరయ్యే మహిళా అభ్యర్థుల కోసం,వారి స్వస్థల జిల్లా లోనే పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని అలాగే మహిళల భద్రత,ప్రయాణ సౌకర్యాలు,కుటుంబ పరిస్థితులు,చిన్నారుల బాధ్యతలు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటేవారిని పొరుగు జిల్లాలకు, దూర ప్రాంతాలకు పంపడం చాలా కష్టసాధ్యమైన విషయం.ముఖ్యంగా గర్భిణీ మహిళలు,చిన్న పిల్లలను చూసుకునే తల్లులు అనవసరమైన ఇబ్బందులు పడుతున్నారు.కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టిన ఈ సమయంలో, టెట్ పరీక్ష కేంద్రాల కేటాయింపులో మహిళలకు,అందరికి 'జిల్లా ప్రాధాన్యత' విధానాన్ని వెంటనే అమల్లోకి తేవాలని కోరుచున్నాము.

# గౌరెకాపరుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గౌరెకాపరుల సమస్యలు పరిష్కారం, విద్యుత్శాఖ నిర్లక్ష్యానికి నిరసనగా పెద్దపల్లి కలెక్టర్ వద్ద గౌరెకాపరుల సంక్షేమ సంఘం నాయకులు ధర్నా చేపట్టారు. సోమవారం గౌరెకాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములుయాదవ్ అధ్యక్షతన చేపట్టిన ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్ మాట్లాడుతూ యాదవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, కానీ రెండేళ్ళు గడుస్తున్నా ఎక్కడి గొంగలి అక్కడే అన్న చందంగా ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. గొర్రెల స్కీం యూనిట్ ధరను రూ.2లక్షల 50వేల పెంచుతామని ఇచ్చిన మాటను నెరవేర్చలేదని ఆరోపించారు. విద్యుత్శాఖ నిర్లక్ష్యంతో గొర్రెలు, గౌరెకాపరులు ప్రాణాలు కోల్పోతున్నారని, విద్యుత్ఘాతంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అరకొరగా పరిహారం అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారని విద్యుత్శాఖపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యుత్ ప్రమాదాల్లో



గొర్రెలకాపరి చనిపోతే అందించే పరిహారం రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచాలని, అలాగే ప్రమాదంలో చనిపోయిన గొర్రెకు రూ.20వేలు, పొట్టేలుకు రూ.30వేల పరిహారం అందించాలని, నష్టం జరిగినపుడు వెంటనే రూ.1లక్ష నుంచి రూ.5లక్షల వరకు తక్షణం సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ కమ్యూనిటీ భవనం నిర్మాణంకు అడ్డంగా ఉన్న ప్రమాదకరమైన 11కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మరును వెంటనే తొలగించాలనే కోరారు. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న గౌరెకాపరులు, యాదవ, గొల్లకుర్మ కులస్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ధర్నాలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, యాదవ సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు తాత సదానందం యాదవ్, దువ్వ సతీష్ యాదవ్ జిల్లా నాయకులు, జికెఎస్ఎస్ పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి దాడి రవి, బీసీ జేఏసీ కన్వీనర్ సలేంద్ర కొమురయ్య, నర అంజయ్య, బత్తిని లక్ష్మణ్, యూత్ అధ్యక్షుడు సాయి, మండల అధ్యక్షుడు బత్తుల లింగం, సొసైటీ అధ్యక్షులు పోల్రాజు, ఆవుల లచ్చయ్య యాదవ్, పర్వ సమ్మయ్య, నర్రా అంజయ్య, పెగడ శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీనివాస్, కుమార్, కార్తీక్, మందస్వామి, మేకల భూమన్న, మ్యాదరవేణి లింగయ్య, గట్టయ్య, దాడి లచ్చన్న, కొమ్ము సతీష్, రేశవేన మల్లయ్య, వెల్పుల సందీప్, తువ్వ రాజయ్య, మల్లెత్తుల ఓదెలు, కొమ్ము గంగయ్య, కొమ్ము రాయమల్లు, కొమ్ము ఐలయ్య, రేషవేణి ఐలయ్య, రేషవేణి వెంకయ్య, కటికరెడ్డి లచ్చయ్య, అట్ల లచ్చయ్య, కొండయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# 19న బిసి రిజర్వేషన్ల సదస్సు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 19న బిసి రిజర్వేషన్ల సాధన కోసం మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో శాలపల్లి - ఇందిరానగర్ లోని దినేష్ కన్వెంషన్ లో బిసి రిజర్వేషన్ల సదస్సును నిర్వహిస్తున్నట్లు మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా విద్య, గౌరవం, సంపద, అధికారం సమీపాలకు రాకుండా బిసి కులాలు అణచివేయబడ్డాయని, ఎన్నో ఏళ్లుగా వ్యవస్థీకృత పీడన పర్యవసానాలను అనుభవిస్తున్నాయని అన్నారు. రాజకీయ రంగంతో పాటు ఏ కీలక రంగంలోనూ బిసిలకు ఉండాల్సినంత వాటా లేదని ఇప్పుడు బిసిలు చైతన్యవంతమై గౌరవప్రదమైన జీవితం, స్థానాలను ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఈ సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న బిసి నాయకులు, దళిత, ప్రజా సంఘాల నాయకులు, ఉద్యకారులు, మేధావులు, హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటి సామ్రాజ్యం, బండి రమేష్, భీమోజు సదానంద%శ్%, కొలిపాక సారయ్య, మార్త రవీందర్, పులి జగన్నాథం, వెల్పుల ప్రభాకర్, సందేల వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామా లకు పట్టాదారు సంతకం తప్పనిసరి

## - రామగిరి మండలం లో 1178 దరఖాస్తులకు నోటీసులు జారీ

## - తహసీల్దార్ పార్నంది సుమన్

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం లో సాదాబైనామా లకు నోటీసులు రెవెన్యూ అధికారులు జారీ చేస్తున్నారు. రామగిరి మండలం లో 1431 సర్వే నెంబర్ లు 1178 మంది దరఖాస్తులు చేసుకున్నారని తహసీల్దార్ పార్నంది సుమన్ తెలిపారు. ఆదివారంపేట లో 52 దరఖాస్తులు, బేగంపేటలో 359, బుధవారంపేట లో 25, జల్లారం లో 52, కల్వచర్ల లో 264, లద్నాపూర్ లో 2, లొంకకేసారం లో 59, మేడిపల్లి లో 37, ముస్త్యాలలో 67, నాగేపల్లి లో 1, పన్నూరు లో 13, రత్నాపూర్ లో 58, సుందిళ్లలో 155, ఉప్పట్ల కేసారం లో 12, వెల్గల పహాడ్ లో 22 దరఖాస్తులు చేసుకున్నారు. రైతులకు గ్రామ జిపివో ద్వారా నోటీసులు జారీ చేశామని తెలిపారు. సాదాబైనామా లకు తప్పనిసరిగ్గా పట్టాదారు సంతకం లేదా వారి వారసుల సంతకం చేయించాలని లేదా నోటరీ అఫిడవిట్ తేవాలని కోరారు.

# ఉద్యోగికి ఈఎస్ఐ చట్టం అమలు ఎంతో కీలకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగికి ఈఎస్ఐ చట్టం అమలు ఎంతో కీలకమని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 డివిజన్ జిఎం కార్యాలయంలో ప్రిన్సిపల్ ఎంప్లాయర్లు, కాంట్రాక్టర్లతో జీఎం బండి వెంకటయ్య సమావేశం నిర్వహించారు. ఈఎస్ఐ చట్టం 'ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ యాక్ట్' అమలు విషయంపై విస్తృతంగా చర్చించడం తో పాటు, కాంట్రాక్టర్ ఉద్యోగులకు లభించే లాభాలు, సౌకర్యాలు, కాంట్రాక్టర్లు తప్పనిసరిగా అమలు చేయవలసిన నిబంధనలు వివరంగా తెలియజేశారు. ఉద్యోగుల సామాజిక భద్రత, వైద్య సదుపాయాలు, కుటుంబ సంక్షేమం దృష్ట్యా ఈఎస్ఐ చట్టం అమలు ఎంతో కీలకమని జీఎం బండి వెంకటయ్య తెలిపారు. ప్రిన్సిపల్ ఎంప్లాయర్లు, కాంట్రాక్టర్లు రాముల సత్యనారాయణ, రమేష్, బత్తిని శ్రీనివాస్, శరత్, సుంకర విజయకుమార్, సెక్యూరిటీ సూపర్వైజర్ లింగారెడ్డి మొదలగు వారు ఈఎస్ఐ చట్టం అమలు విషయంలో పూర్తి సహకారం అందించేందుకు అంగీకరించారు. ఈ సమావేశంలో ఎస్టేటు జీఎం ఏ.రాముడు, పర్సనల్ ఏజీఎం అరవింద్ రావు, సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్, సివిల్ అధికారి రాజు, ఫారెస్ట్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# యోగాతో యువత కు ఒత్తిడి దూరం

**సూర్య, హుజురాబాద్**



నేటి సమాజంలో ఉరుకుల, పరుగుల జీవితాల్లో ఉండే యువత తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, యోగాతో దీనిని దూరం చేయవచ్చని హెల్ప్ ప్రోగ్రామ్ జోనల్ కో ఆర్డినేటర్ వెంకట రమణ, హుజురాబాద్ ప్రాంత కో ఆర్డినేటర్ ఎల్. శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ పి. ప్రసాద్ అధ్యక్షతన హార్ట్ ఫుల్ నెస్ ఎక్స్పీరియన్స్ ఆఫ్ లైఫ్ పొటెన్షియల్ (హెల్ప్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక, మంచి ఆరోగ్యం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు రోజు వారి కార్యక్రమాలు, ఆహార పదార్థాలు, కూరగాయలు ఏ విధంగా కలుషితం అవుతున్నాయని అన్నారు. ఉదయం లేచింది మొదలు పడుకునే వరకు అనేక ఒత్తిడిలకు విద్యార్థులు గురవుతారని, వీటిని తగ్గించు కోవాలంటే ప్రతి ఒక్కరూ కూడా కనీసం ఒక గంటసేపు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టి ధ్యానం, యోగా, చేస్తూ ఆరోగ్య సంరక్షణ సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ పి. ప్రసాద్ మాట్లాడుతూ దేశం బాగుపడాలి అంటే కేవలం ఆర్థికంగా ఎదగడమే కాదు, ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందినట్లు అని అన్నారు. కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్ టి. రాజేశం, కళాశాల అధ్యాపకులు సుగుణ, శైలజ, జ్యోతి, విజేందర్ రెడ్డి, వాసుదేవా రావు, రాజశేఖర్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపి కెప్టెన్ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి కెప్టెన్ వి. లక్ష్మీ కాంతారావు జన్మదిన వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఆయన మరిన్ని జన్మదినాలు జరుపుకొని ప్రజాసేవలో పాల్గొనాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, కల్లేపల్లి రమాదేవి, ముక్క రమేష్, పాల కిషన్, కల్లేపల్లి రోశేందర్, సోషల్ మీడియా కన్వీనర్ తులసి లక్ష్మణమూర్తి, దిల్ శ్రీనివాస్, వెల్పుల రత్నం, పాస్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ కరీంనగర్ రూరల్ డివిజన్ ఎన్నికలు

## - అధ్యక్షులుగా మట్టెల కనకయ్య ఎన్నిక

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని రామంచ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న మట్టెల కనకయ్యను విద్యుత్ శాఖలో గల యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) కరీంనగర్ రూరల్ డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సిఐటియు కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశంలో కనుకయ్యను ఎన్నుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన తోటి ఉద్యోగులందరికీ కనకయ్య కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ దీపుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని హక్కుల సాధనకు కృషి చేస్తానని చెప్పారు..ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కె ఈశ్వర్ రావు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాలా స్వామి, కరీంనగర్ రూరల్ టౌన్,అధ్యక్ష

# సిరిసిల్ల డ్రైవర్లకు కేటీఆర్ భరోసా

**- జిల్లాలో ఉన్న ఆటో అన్నలకు 5 లక్షల ప్రమాద బీమా కడుతానని హామీ - ఆటో అన్నలకు బాకీ పడిన 24 వేల బాకీ వెంటనే చెల్లించాలని డిమాండ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కోసం అవసరమైన ప్రీమియంను తానే చెల్లిస్తానని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో ఆటో డ్రైవర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉన్నదని గుర్తు చేస్తూనే, ప్రస్తుత ప్రభుత్వం డ్రైవర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక, వారి సంక్షేమానికి చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించారు.

**-5 లక్షల బీమాను రద్దు చేసి ఆటో అన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం**



గత కేసీఆర్ ప్రభుత్వం అసంఘటిత రంగంలోని డ్రైవర్లందరికీ, కేవలం ఆటో డ్రైవర్లకే కాకుండా, రైతు బీమా తరహాలోనే 5 లక్షల ప్రమాద బీమా (యాక్సిడెంట్ ఇన్సూరెన్స్) అమలు చేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. దురదృష్టవశాత్తూ ఎవరికైనా ప్రమాదం జరిగితే ఈ బీమా ద్వారా చాలామందికి డబ్బులు అందాయని తెలిపారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పోయిన అక్టోబర్ నెలలో ఈ బీమా ప్రీమియంను కట్టకపోవడంతో, ఆటో కార్మికులు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**-ప్రతి ఆటో డ్రైవర్‌కు 24 వేల కాంగ్రెస్ బాకీ**

ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు నెలకు 1,000 చొప్పున సహాయం చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే, ప్రభుత్వం ఏర్పాటై దాదాపు రెండేళ్లు కావస్తున్నా ఆ హామీని నిలబెట్టుకోలేదని కేటీఆర్ విమర్శించారు. రెండేళ్లకు కలిపి ప్రతి ఆటో డ్రైవర్‌కు ప్రభుత్వం 24,000 రూపాయలు బాకీ ఉందన్నారు. ముందు ఆ బాకీ కట్టండి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, 100 రోజుల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన సంక్షేమ బోర్డును కూడా రెండేళ్లు అవుతున్నా ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వానికి డ్రైవర్ల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు.

# పుల్లారెడ్డి రచనల పుస్తకావిష్కరణ సభ ను జయప్రదం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

స్వాతంత్ర పోరాటంలో యువకునిగా పాల్గొంటూ తెల్ల దొరల పాలన తో పాటు నల్ల దొరల దోపిడీ పోవాలంటే కమ్యూనిజమే మార్గమని ఇంజనీరింగ్ చదువును వదలి, ఉద్యమ బాట పట్టిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రచించిన రచనల పుస్తకావిష్కరణ సభ ను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు బి.అశోక్ కోరారు. 8వ కాలనీ లో రచనల పుస్తకావిష్కరణ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. రచనలు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ బుక్ ప్రింట్ చేయడం జరిగిందని, ఆ పుస్తకం తెలుగు,



ఇంగ్లిష్ కాపీలను ఈ నెల 19 న మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించేందుకు కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సభ జరుగుతుందని తెలిపారు. జిల్లా నాయకులు బి.అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీల వర్గ సంకర రాజకీయాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డిల నాయకత్వంలో విప్లవ పంథాను నిలబెట్టడంలో పుల్లారెడ్డి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అతివాదం, మితవాదం కవల పిల్లలు వంటివని, కావున ఆ రెండు వాదాలకు గురికాకుండా ప్రజాపంథాలో ప్రజా ఉద్యమ నిర్మాణం, పార్టీ నిర్మాణం చేయడంలో సీపీ ఎంత కృషి చేస్తూ జాతీయ, అంతర్జాతీయ విషయాలు సిద్ధాంత రచనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శాంతమ్మ, పద్మ, డి.దుర్గమ్మ, శంకర్, నరసయ్య, రాజేశం, కే.పద్మ, బి. స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు తాగితే రూ 5వేల జరిమానా

**మోపాల్ సూర్య**

మోపాల్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) పెత్తనం పెరిగిపోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్లు గీత కార్మికులు కల్లు అమ్ముకుంటే, వారి వద్ద కల్లు తాగిన వారిపై రూ 5వేల జరిమానా విధిస్తామని వీడీసి హెచ్చరించింది. ముగ్గురు కార్మికులు నెల నెలా డబ్బు చెల్లిస్తున్న, ఆర్థిక ఇబ్బందులతో ఒకరు చెల్లించలేనని చెప్పడంతో ఈ ఆంక్షలు విధించినట్లు తెలిసింది. ఈ విషయం దశగౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు.

## యాదవ సంఘ కార్యవర్గ ఎన్నిక

**సూర్య పెగడపల్లి**

భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమరు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కార్యవర్గ ఎన్నిక సోమవారం నిర్వహించారు. మండలం కమిటీ గౌరవ అధ్యక్షుడు పలుమార్ విజయ్ యాదవ్, అధ్యక్షులుగా గంగుల కొమురెల్లి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బల్కం కుమారస్వామి,ఉపాధ్యక్షులుగా నెత్తట్ల రాజేశం, మారంకొమురయ్య, కనకయ్య, తొట్ల వీరేశం కార్యదర్శిగా దండవేణి మల్లేష్, వీర న వేణి గంగాధర్, అధికార ప్రతినిధిగా పాశం తిరుపతి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బినవేని ముఖేష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ జిల్లా యూత్ అధ్యక్షులు రేపటి శేఖర్ ప్రధాన కార్యదర్శి కుంభ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజావాణిలో సమస్యల పరిష్కా రం కోసం వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదన పు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్ర మం సందర్భంగా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి లో దరఖాస్తులు చేసుకోగా అదనపు కలెక్టర్ ఆ దరఖాస్తులను పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరిం చాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల**



కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల క్యాంపు కార్యాలయంలో పట్టణ-మండలాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం 7,98,000 విలువైన 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కే.సీ.ఆర్ సంకల్పంతో తెలంగాణలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకొని ప్రతి ఇంటికీ సంక్షేమం చేరిందన్నారు. కే.సీ.ఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు పేదల జీవితాలను మార్చాయని గుర్తుచేశారు. పోషణ కిట్లను నిలిపివేయడం ప్రభుత్వం చేసిన పొరపాటని హెచ్చరించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు, రాష్ట్ర జీడీపీ వృద్ధిall బీఆర్ఎస్ పాలన సాధించిన విజయాలని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు విజయాన్ని అందించి కే.సీ.ఆర్ సంక్షేమ పాలనను తిరిగి తీసుకురావాలని ప్రజలను పిలుపునిచ్చారు.

## శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**సూర్య పెగడపల్లి**

చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు కు పెగడపల్లి మండల కేంద్రంలో హిందూ ధర్మ రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమ వారం భూమి పూజ చేశారు. ప్రాథమిక సహకార సంఘం కార్యాలయ సమీపంలో ఈ విగ్రహం ఏర్పాటు గాను కమిటీ సభ్యులు శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి, నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సాయికృష్ణ, సభ్యులు కార్తీక్, సుధాకర్, రాజశేఖర్, కొమురెల్లి, శ్రీనివాస్, గంగసాగర్, మల్లేశం, సుధాకర్, మహిపాల్, అరవింద్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపీఎస్ పెన్షనర్స్‌కు కనీస పెన్షన్ వెంటనే చెల్లించాలి

**- టా ప్ర జిల్లా శాఖ**

**సూర్య కరీంనగర్**




Telangana All Pensioners and Retired Persons Association(టా ప్ర) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈపీఎఫ్ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఈపీఎస్ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పిఆర్ఓ ఆడేపు శ్రీనివాస్‌కు మెమోరాండం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు చందు పట్ల జనార్ధన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 82 లక్షల ఈపీఎస్ పెన్షనర్లలో 37 లక్షల మంది ఇంకా కనీసం రూ.1,000 పెన్షన్ కూడా పొందకపోవడం తీవ్ర ఆందోళనకరమన్నారు. 2014లో కనీస పెన్షన్ రూ.3,000గా పెంచి డి.ఏ. చెల్లిస్తామని చేసిన హామీని కేంద్ర ప్రభుత్వం నేటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. పెరుగుతున్న ధరల దృష్ట్యా EPS పెన్షనర్లకు కనీసం రూ.9,000 పెన్షన్, హయ్యర్ ఆప్షన్ ద్వారా గరిష్ట పెన్షన్, ఉచిత వైద్య–రవాణా సదుపాయాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టా ప్ర జిల్లా నాయకులు తిరుమలయ్య, మల్లయ్య, మునీరుద్దీన్, మోహన్ రెడ్డి, భూమయ్య, మహేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మ ఫ్యాషన్ మాల్‌లో అగ్నిప్రమాదం

**- సుమారు కోటి రూపాయల వరకు నష్టం**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కోర్టు సర్కిల్ వద్ద ఉన్న మహాలక్ష్మి ఫ్యాషన్ మాల్‌లో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో భారీ నష్టం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మాల్‌లోని ఎయిర్ కండీషనర్లు, రెడీమేడ్ దుస్తులు, ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. నష్టం దాదాపు రూ.1 కోటి వరకు ఉంటుందని అంచనా.సమాచారం అందుకున్న వెంటనే కరీంనగర్, మనకొండూరు ఫైర స్టేషన్ సిబ్బంది వేగంగా అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. పెద్ద ప్రమాదాన్ని నివారించగలిగినట్లు ఫైర శాఖ అధికారులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో యువత సత్తా చాటాలి

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ రూరల్ బీ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో యువత సత్తా చాటాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ ,సామాజిక సేవకులు ,బిజెపి జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. యువత చేతిలోనే భవిష్యత్ ఉందని మహనీయుల స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి గ్రామాలలో అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పుట్ట మధు కు మద్దతుగా

**సూర్య, సెంటినరీ కాలనీ**



సీబీఐ విచారణకు వెళ్లిన మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు కు మద్దతుగా భారీగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం గోదావరిఖని కి తరలి వెళ్లారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా బహుజన బాంధవుడు, జననేత పుట్ట మధు పై చేసిన తప్పుడు ఆరోపణలపై రామగుండం పోలీస్ కమిషనరేట్ లో సీబీఐ విచారణకు హాజరయ్యారు. జననేత పుట్ట మధు కు సంఘీభావంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.